
"నిన్ను నువ్వు బలహీనుడిగా భావించడం గొప్ప పాపం."

RNI NO: APTEL/25/A4894

ఉషశ్రీ

USHASRI తెలుగు దినపత్రిక

RNI NO: APTEL/25/A4894
ఉషశ్రీ USHASRI తెలుగు దినపత్రిక
సమస్యలతో ఒంటరిగా పోరాడకండి.
సమాచారం - సహకారం -
పరిస్కారం ఒకే చోట సంప్రదించండి
9295003377

సంపుటి : 01 | సంచిక : 78 | విజయవాడ | ఎడిటర్ : ఇలిపిళ్ల మోహన్ | శుక్రవారం 29 - 05 - 2026 | పేజీలు : 08 | వెల : రూ.2/-

Published From : Visakhapatnam Vijayawada Guntur Tirupati Kurnool Nellore Rajahmundry Kakinada Anantapur Kadapa Eluru Ongole Srikakulam Vizianagaram Machilipatnam Chittoor

లోకేష్ ప్రతిపాదన ఓకే

లోకేష్ ప్రతిపాదనను ఆమోదిస్తున్నాం

- మహిళలకు టీడీపీలో 33 శాతం రిజర్వేషన్లు
- 2029 ఎన్నికల లక్ష్యంగా ఇప్పటి నుంచే సిద్ధం
- కార్యకర్తల సంక్షేమానికి రూ.160 కోట్లు ఖర్చు
- 24.5 లక్షల మందితో వర్చువల్ మహానాడు రికార్డు....
- బీసీల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తామన్న చంద్రబాబు
- 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు
- విద్యుత్ ఛార్జీలు పెంచబోమని స్పష్టీకరణ.....
- ఏఐ, క్వాంటం టెక్నాలజీలపై ప్రభుత్వం దృష్టి

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

"జై కార్యకర్త... జై జై కార్యకర్త" అంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపుతూ, భవిష్యత్ రాజకీయాలకు, ప్రభుత్వ పాలనకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తూ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు మహానాడు ముగింపు వేదికపై నుండి ఉద్విగ్న ప్రసంగం చేశారు. రెండు రోజుల పాటు డిజిటల్ వేదికగా అత్యంత వైభవంగా జరిగిన ఈ మహానాడులో కార్యకర్తే అధినేత అనే స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, 2029 ఎన్నికలే లక్ష్యంగా ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లోకేష్ ప్రతిపాదనను ఆమోదిస్తూ పార్టీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చంద్రబాబు చారిత్రక ప్రకటన చేశారు. బీసీలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తామని ఉద్ఘాటించారు. ఈ వర్చువల్ మహానాడుకు రాష్ట్రవ్యాప్తంగా 1,875 క్లస్టర్ల నుండి, 12 దేశాల నుండి ఏకంగా 24.5 లక్షల మంది హాజరుకావడం ఒక చరిత్ర అని, రికార్డులు సృష్టించడం, వాటిని తిరగరాయడం టీడీపీకే సాధ్యమని చంద్రబాబు అన్నారు.

అది గొడ్డలి పార్టీ

మాది రాజ్యాంగాన్ని నమ్మిన పార్టీ హోం మంత్రి అనిత

- టీడీపీ మహానాడులో అనిత ప్రసంగం
- ప్రత్యర్థి పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు
- చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్న అనిత
- 20 ఏళ్లు టీడీపీ అధికారంలో ఉంటే ఏపీ ప్రపంచంలోనే నెంబర్ వన్
- మహానాడును మహిళలకు అంకిత–మివ్వడంపై చంద్రబాబుకు ధన్యవాదాలు

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికగా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రత్యర్థి పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత ఐదేళ్ల పాలన విధ్వంసకరంగా సాగిందని, అది ప్రజావేదిక కూల్చివేతతో మొదలైందని ఆరోపించారు. ప్రత్యర్థి పార్టీని"గొడ్డలి పార్టీ"గా అభివర్ణించిన ఆమె, టీడీపీ రాజ్యాంగాన్ని గౌరవించే పార్టీ అని స్పష్టం చేశారు. మహానాడు రెండో రోజు రాజకీయ తీర్మానాన్ని బలపరుస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి కోసం పోరాడిన మహిళలను బూటుకాళ్లతో తొక్కించారని, నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని అనిత ధ్వజమెత్తారు. దళితుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తిని మండలికి పంపిన నీచపు ఘనత ఆ పార్టీదేనని తీవ్రంగా విమర్శించారు. తాము గొడ్డళ్లు చేతికిచ్చే పార్టీ కాదని, యువనేత లోకేష్ రాజ్యాంగబద్ధమైన పాలన అందిస్తారని, ఆయన చేతిలో ఉన్నది 'రెడ్ బుక్' అని అన్నారు. ముఖ్యమంత్రి

సోషల్ మీడియాలోనూ పోరాడాలి

- మహానాడు-2026లో రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి
- ఎన్టీఆర్ ఆత్మగౌరవం, చంద్రబాబు ఆత్మవిశ్వాసం, లోకేష్ మనోధైర్యం పెంచారన్న రామ్మోహన్
- రాష్ట్రానికి సుస్థిర పాలన అందించడం టీడీపీ బాధ్యత అని స్పష్టీకరణ
- మూడు తరాలుగా టీడీపీ మహిళలకు ప్రాధాన్యత ఇస్తే, ప్రతిపక్షం కత్తుల సంస్కృతిని ప్రోత్సహించిందని విమర్శ

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

క్షేత్రస్థాయిలో పార్టీ కోసం ఎంతగా శ్రమిస్తున్నామో, అదే స్థాయిలో సోషల్ మీడియాలో కూడా కష్టపడాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయి పోరాటంతో పాటు, ఆన్‌లైన్‌లో కూడా పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ విజయాలను

ఎన్టీఆర్ జయంతి వేళ ప్రధాని మోదీ ట్వీట్

- ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ
- ఎన్టీఆర్ సేవలను కొనియాడిన ప్రధాని నరేంద్ర మోదీ
- తెలుగు ప్రజల ఆత్మగౌరవ ప్రతీకగా ఎన్టీఆర్
- ఎన్టీఆర్ ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నామన్న చంద్రబాబు

జాతీయం, ఉష శ్రీ

ఇవాళ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 103వ జయంతి.తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.. ఆయన జయంతి వేడుకలను నిర్వహిస్తోన్నారు.. పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ కూడా ట్వీట్ చేశారు. ఆయన పేదల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయారని.. ఆయన ఎంతోమందికి స్ఫూర్తి అన్నారు ప్రధాని. విశ్వవిఖ్యాత నటసర్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి నేడు (మే 28). ఆయన 103వ

జగన్ కాలి గోటికి కూడా సరిపోరు

- మహానాడులో టీడీపీ నేతల భాష అసహ్యంగా ఉందన్న రోజా
- ఇది సైకిల్ పార్టీ మహానాడా? లేక సైకో పార్టీ మహానాడా? అంటూ ఫైర్
- జగన్ అంటే టీడీపీ నేతల వెన్నులో వణుకు పుడుతోందని వ్యాఖ్య
- చెల్లికి ఆస్తిలో జగన్ ఇచ్చినంత వాటా ఎవరూ ఇచ్చి ఉండరన్న రోజా

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

మహానాడులో టీడీపీ నేతలు వాడుతున్న భాష, వారి బాడీ లాంగ్వేజ్ అసహ్యంగా ఉన్నాయని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా మండిపడ్డారు. తమ అధినేత జగన్ కాలి గోటికి సరిపోని వారు కూడా ఆయన గురించి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సైకిల్ పార్టీ మహానాడా? లేక సైకో పార్టీ మహానాడా? అని ప్రశ్నించారు. మహానాడు ఫ్లాప్ అయిందని... టీడీపీ కార్యకర్తలు కూడా మహానాడును పట్టించుకోవడం లేదని ఎద్దేవా

పోలీసులకు ఫిర్యాదు చేయాలని పిలుపు

ప్రార్థనా మందిరాల మైకులపై ఫిర్యాదు చేయాలన్న రఘురామ
10 రోజుల్లో చర్యలేకపోతే మెయిల్ చేయాలని సూచన
శబ్ద కాలుష్య నిబంధనలు కచ్చితంగా పాటించాలని హెచ్చరిక
అనుమతులు లేకుండా ప్రార్థనా స్థలాల నిర్మాణంపై ఆందోళన

ఆంధ్రప్రదేశ్, ఉష శ్రీ

ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ ప్రజల్ని అలర్ట్ చేశారు.. వారికి కీలక సూచన చేశారు. ఒకవేళ ప్రార్థనా మందిరాల దగ్గర శబ్ద కాలుష్యం ఉంటే వెంటనే ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు స్థానికంగా ఉండే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని.. ఒకవేళ వారు చర్యలు తీసుకోకపోతే ఆ వివరాలను మెయిల్ ఐడీకి పంపాలని కోరారు రఘురామ. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు మరోసారి ప్రార్థనా మందిరాలకు సంబంధించిన మైకులపై ప్రజల్ని అప్రమత్తం చేశారు. ఎక్కడైనా ప్రార్థనా మందిరాల దగ్గర శబ్ద కాలుష్యం ఎక్కడ ఉంటే ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలు ఎలా ఫిర్యాదు చేయాలో చెబుతూ ఆ ఫారమ్‌ను జత చేశారు. ప్రజలు దగ్గరలోని పోలీస్ స్టేషన్‌లలో మైకుల గురించి వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. ఒకవేళ 10 రోజులలోగా ఈ మైకు సమస్యకు పరిష్కారం లభించకపోతే.. ప్రార్థనా మందిరాలపై ఇచ్చిన ఫిర్యాదు కాపీతో పాటు సంబంధిత పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ పేరు, మొబైల్ వివరాలనూ వశ్రీబస్త్రబ–జవవత్ఝీశ్రీవఝుత్ఝీతీతీతీఏస్త్రఝుఅశ్రీ.ఎశీఎ మెయిల్ అడ్రస్‌కు పంపాలని సూచించారు. రఘురామకృష్ణరాజు గతంలోనూ ప్రార్థనా మందిరాల దగ్గర శబ్ద కాలుష్యంపై డీజీపీతో పాటుగా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఛైర్మన్‌కు లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌లో.. ప్రజల నుంచి చర్చిలు, కొన్ని దేవాలయాల్లోని మైకుల వల్ల

జగన్ కాలి గోటికి కూడా సరిపోరు

చేశారు. చంద్రబాబుది మహానాడు కాదు.. దగానాడు అనేది ప్రజలకు అర్థమయిందని రోజా వ్యాఖ్యానించారు. మహానాడులో టీడీపీ నేతలంతా ఎక్కువగా జగన్ నామస్మరణే చేస్తున్నారని అన్నారు. జగన్ అంటేనే టీడీపీ నేతల వెన్నులో వణుకు పుడుతోందని చెప్పారు. జగన్ దెబ్బకు ఢిల్లీలో అమిత్ షా కాళ్లను లోకేశ్ పట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారి పోయాయని విమర్శించారు. విపక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని మండిపడ్డారు. సైకో పాలనతో జనాలను వేధిస్తున్నది మీరు కాదా చంద్రబాబు అని రోజా ప్రశ్నించారు. ఇద్దరు, ముగ్గురు పిల్లలను కనాలని మహిళలకు చెప్పడానికి చంద్రబాబు ఎవరు అని అన్నారు. నందమూరి హరికృష్ణ శవం దగ్గర కేటీఆర్ తో పొత్తుల గురించి మాట్లాడింది మీరు కాదా? అని ప్రశ్నించారు. లోకేశ్ ఎమ్మెల్యేగా తొలిసారి పోటీ చేసినప్పుడు ఓడిపోయారని... ఓటమి ఎరుగని నేత జగన్ అని అన్నారు. తన చెల్లెలికి జగన్ ఇచ్చినంత ఆస్తి ప్రపంచంలో ఎవరూ ఇచ్చి ఉండరని రోజా అన్నారు. హెరిటేజ్ ఆస్తుల్లో తల్లికి, చెల్లికి చంద్రబాబు ఎంత వాటా ఇచ్చారో చెబుతారా అని ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే వైఎస్ వివేకా హత్య జరిగిందని చెప్పారు. వివేకా హత్య గురించి షర్మిల, సునీత అప్పుడు ఎందుకు అడగలేదని ప్రశ్నించారు

పోలీసులకు ఫిర్యాదు చేయాలని పిలుపు

ఇబ్బందులు ఎదురవుతున్నాయనే ఫిర్యాదులు వచ్చాయన్నారు. చాలామంది ఇదే సమస్యను ప్రస్తావించడంతోనే చర్యలు తీసుకోవాలని తాము ఫిర్యాదు చేశామన్నారు. చట్ట ప్రకారం పోలీసుల అనుమతితో పరిమితమైన డెసిబుల్స్‌లో మైకు ఉపయోగించాలని.. కానీ చాలామంది నిబంధనల్ని ఉల్లంఘించి ఇళ్ల మధ్యలోనే మైకులు పెడుతున్నారని ఆరోపించారు. ఒకవేళ ఎవరైనా కొత్తగా చర్చిలు, ఆలయాలు నిర్మించాలంటే సొంత స్థలాల్లో పంచాయతీ తీర్మానం ఉండాలని.. అలాగే ఆ జిల్లా కలెక్టర్ నుంచి అనుమతి వచ్చిన తర్వాతే నిర్మాణం చేయాలన్నారు. కానీ కొంతమంది మాత్రం ఎలాంటి అనుమతుల లేకుండా ఇళ్ల మధ్యలో చర్చిలు ఏర్పాటు చేస్తున్నారని ఆరోపించారు రఘురామ. జనావాసాల మధ్య చర్చిలు ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమన్నారు. రఘురామ ఈ నెల 11వ తేదీన.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రార్థనా స్థలాలలో లౌడ్ స్పీకర్‌ల కారణంగా ఏర్పడుతున్న శబ్ద కాలుష్యంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, డీజీపికి ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న లౌడ్ స్పీకర్లను నియంత్రించేందుకు శబ్ద కాలుష్య నియంత్రణ, భారతీయ న్యాయ సంహిత (దీఎస్) నిబంధనలను కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు రఘురామకృష్ణంరాజు.

ఎన్టీఆర్ జయంతి వేళ ప్రధాని మోదీ ట్వీట్

జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో ఘన నివాళులు అర్పించారు.. టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే టీడీపీ పెద్ద పండుగ మహానాడును కూడా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. 'మహనీయులు ఎన్టీఆర్ గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు. పేదలకు, అణగారిన వర్గాలకు గౌరవాన్ని కల్పించే దిశగా ప్రజా సంక్షేమం, సుపరిపాలన పట్ల ఆయనకున్న అంకితభావం నేటికీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచి ఉంది. చలనచిత్ర రంగానికి ఆయన అందించిన సేవలు తరతరాలను అలరిస్తూనే ఉన్నాయి. ఆయన జీవితం, ఆశయాలు ఎంతోమందికి అపారమైన స్ఫూర్తిని అందిస్తూనే ఉంటాయి. నా మిత్రుడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ లోని ఎన్ డిఎ ప్రభుత్వం, ప్రజల కోసం ఆయన కలలుగన్న ఆశయాలను సాకారం చేయడానికి కట్టుబడి ఉంది' అంటూ మోదీ ట్వీట్ చేశారు. 'కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు... మహాపురుషులవుతారు అనే మాటకు నిలువెత్తు నిదర్శనం అన్న ఎన్టీఆర్. తెలుగు ప్రజల ఆరాధ్యుడు, విశ్వ విఖ్యాతుడు, మహామనిషి శ్రీ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. 1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరులో జన్మించిన ఆయన తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన కారణజన్ముడు. సినీ వినీలాకాశంలో రాముడుగా, కృష్ణుడుగా చెరగని ముద్ర వేసిన ఆయన రాజకీయ రంగంలో ధృవతారగా వెలిగారు. తెలుగు ప్రజల జీవితాల్లో పెను మార్పులు తెచ్చిన ఆధునిక సంఘ సంస్కర్త ఆయన. ఆ యుగ పురుషుడికి మరొక్కమారు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను' అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. 'ప్రపంచానికి తెలుగుజాతి ఖ్యాతిని చాటిచెప్పిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారకరామారావు గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలు స్మరిస్తూ నివాళులు అర్పిస్తున్నాను. తెలుగుజాతి ఆత్మగౌరవంగా తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అణగారిన వర్గాలకు అండగా పసుపు జెండాని నిలబెట్టారు. మహిళా సాధికారతకు బాటలు వేశారు. ప్రజల కోసం..ప్రగతి కోసం తెలుగుదేశం పార్టీని అంకితం చేశారు. సంక్షేమానికి చిరునామా అయ్యారు. అన్నా అంటే నేనున్నానంటూ ఆదుకున్నారు. కోట్లాది హృదయాల్లో కొలువైన మరణంలేని మహా మనిషి ఎన్టీఆర్‌కు జోహార్లు. తాతా..మీరే తెలుగు ప్రజల కీర్తి..మీరే మాకు నిత్యనూతన స్ఫూర్తి' అంటూ మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.

అది గొడ్డలి పార్టీ

చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అనిత అన్నారు. 2014లో నవ్యాంధ్రకు సీఎంగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు, అమరావతి, పోలవరం పనులను పరుగులు పెట్టించారని గుర్తు చేశారు. రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000కు పెంచిన ఘనత ఆయనదేనని కొనియాడారు. రానున్న 20 ఏళ్లు ఇదే ప్రభుత్వం కొనసాగితే, 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ మహానాడును మహిళలకు అంకితం చేసిన చంద్రబాబుకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గత పాలనలో విధ్వంసమే: సోమిరెడ్డి : తెలుగుదేశం పార్టీ మహానాడు-2026 రెండో రోజు సమావేశాలు వాడివేడిగా సాగాయి. మౌలిక సదుపాయాలు, దేవాలయాల పరిరక్షణపై ప్రవేశపెట్టిన తీర్మానాల సందర్భంగా టీడీపీ నేతలు గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ వెనక్కి వెళ్లిందని ఆరోపించారు. మౌలిక సదుపాయాలపై ప్రవేశపెట్టిన తీర్మానంపై ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడారు. 2019-24 మధ్య వైసీపీ పాలనలో రాష్ట్రంలో కేవలం 1,800 కిలోమీటర్ల రోడ్లు మాత్రమే నిర్మించారని, తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 5,050 కిలోమీటర్ల రహదారులను నిర్మించిందని ఆయన పోల్చి చెప్పారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలోని రోడ్లలో 50 శాతం దెబ్బతిన్నాయని ఆరోపించారు. అమరావతి కోసం భూములిచ్చిన రైతులు 1,631 రోజుల పాటు ఉద్యమం చేశారని, ఈ పోరాటంలో 230 మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. "మావిగన్" పేరుతో వైసీపీ డ్రామాలు ఆడుతోందని, వారి గన్ కల్చర్ ఇంకా పోలేదని విమర్శించారు.

'గొడ్డలి పార్టీ' పాలనలో దేవాలయాలు ధ్వంసమయ్యాయి: పనబాక లక్ష్మి: దేవాలయాల పరిరక్షణ తీర్మానంపై టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి ప్రసంగించారు. 'గొడ్డలి పార్టీ' పాలనలో దేవాలయాలు ధ్వంసమయ్యాయని, తిరుపతి లడ్డూను అపవిత్రం చేశారని ఆమె ఆరోపించారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులను గత

ప్రభుత్వంలోని నేతలు దోచుకున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం అర్చకుల వేతనాలు, ధూప దీప నైవేద్యాల నిధులను పెంచిందని, వేద పండితులకు గౌరవ వేతనం అందిస్తోందని తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులతో దేశవ్యాప్తంగా 5,000 దేవాలయాల నిర్మాణం చేపట్టామని వివరించారు.

లోకేష్ ప్రతిపాదన ఓకే

కార్యకర్తే పార్టీకి బలం, భవిష్యత్తు: ప్రసంగం ఆద్యంతం చంద్రబాబు కార్యకర్తల త్యాగాలను, సేవలను స్మరించుకున్నారు. "శాశ్వతంగా పార్టీని మోసింది, మోసేది, మోయబోయేది కార్యకర్తలే. వారందరికీ నా పాదాభివందనం. నాపై కార్యకర్తలు, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తాను" అని ఆయన భావోద్వేగంతో ప్రసంగించారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లు ఖర్చు చేశామని, వారి పిల్లల విద్య, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెడుతున్నామని తెలిపారు. "ఎథికల్ ఎకనమిక్ ఎంపవర్మెంట్ మా లక్ష్యం. నీతి నిజాయితీగా కార్యకర్తలు ఆర్థికంగా ఎదిగేలా నేను బాధ్యత తీసుకుంటాను" అని భరోసా ఇచ్చారు. మెడపై కత్తి పెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలిన కార్యకర్తలే తనకు శిరోధార్యమని చెబుతూ, వారి త్యాగాలను గుర్తుచేసుకున్నారు.

గొడ్డలి పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు: ప్రతిపక్షంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గొడ్డలి పార్టీకి అధికారం పోయింది, ప్రతిపక్ష హోదా పోయింది, అయినా అహంకారం మాత్రం పోలేదు. కుట్రలు, కుతంత్రాలు మానడం లేదు" అని దుయ్యబట్టారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకైనా యువత, రైతులు, మహిళలు వంటి విభాగాలుంటే, గొడ్డలి పార్టీకి మాత్రం గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్, సోషల్ మీడియా సైకోల బ్యాచ్, ఫేక్ ప్రచారాల పేటీఎం బ్యాచ్, హత్యా రాజకీయాల కిరాయి హంతక బ్యాచ్, దేవాలయాలపై దాడి చేసే బ్యాచ్, కల్తీ లిక్కర్ బ్యాచ్ వంటి ఏడు విధ్వంసక విభాగాలున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని, అదే సమయంలో నాయకులు, కార్యకర్తలు తమ వ్యక్తిత్వానికి మరక అంటకుండా జాగ్రత్తపడాలని హితవు పలికారు. "డబ్బు పోతే సంపాదించుకోగలం, క్యారెక్టర్ పోతే కోలుకోలేం" అని ఆయన నొక్కి చెప్పారు. "గొడ్డలి పార్టీ నెవర్ అగైన్, ఎన్డీఏ అగైన్ అండ్ అగైన్" అనేదే మన నినాదం కావాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

ప్రజా పాలనే మా నమూనా: గత పాలనను "పరదాల పాలన"గా అభివర్ణిస్తూ, తమది ప్రజల మధ్య ఉండే ప్రభుత్వమని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వ నిర్వాకంతో అన్ని వ్యవస్థలూ విధ్వంసం అయ్యాయి. వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థకు కేంద్ర సహకారంతో ఆక్సిజన్ ఇచ్చాం. రూ.10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని రీషెడ్యూల్ చేస్తున్నాం" అని తెలిపారు. "సీఎం అంటే కామన్ మ్యాన్" అనేలా తన పాలన ఉంటుందని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పథకాలు అందుతున్నాయో లేదో స్వయంగా తనిఖీ చేస్తున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని, కేవలం 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని సంతోషం వ్యక్తం చేశారు. కేవలం 36 రోజుల్లోనే 5వ తరం ఫైటర్ జెట్ తయారీ ప్రాజెక్టు ఏపీకి రావడం "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్"కు నిదర్శనమని అన్నారు.

సంపద సృష్టి - సర్వతోముఖాభివృద్ధి: సంపద సృష్టించి, దానిని ప్రజలకు పంచడమే తమ ప్రభుత్వ విధానమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఆదాయం లేకుండా అప్పులు చేసి సంక్షేమం చేయడం కాదు, సంపద సృష్టించి సంక్షేమం అందించడమే టీడీపీ లక్ష్యం" అని స్పష్టం చేశారు. ఒకటో తేదీనే పెన్షన్, మహిళలకు స్త్రీశక్తి, తల్లికి వందనం వంటి పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రూ.40 వేల కోట్లతో ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి-కావేరి అనుసంధానంతో పాటు, గోదావరి నీటిని నల్లమల సాగర్‌కు తరలించే ఆలోచన చేస్తున్నామన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, భవిష్యత్తులో యూనిట్‌కు రూ.1.20 మేర తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. అక్రమ పత్రికలు మెగా డీఎస్సీపై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, యువతలో అశాంతి సృష్టిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

భవిష్యత్ తరాలకు భరోసా: ఈ మహానాడును మహిళలకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించిన చంద్రబాబు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ ప్రతిపాదన మేరకు పార్టీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చారిత్రక ప్రకటన చేశారు. యువత భవిష్యత్తు కోసమే ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి నూతన టెక్నాలజీలను రాష్ట్రానికి తీసుకొస్తున్నామని చెప్పారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా ముందుకు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. రాష్ట్ర పురోభివృద్ధికి టెక్నాలజీ ఎంత అవసరమో, మానసిక ప్రశాంతతకు ఆధ్యాత్మికత కూడా అంతే అవసరమని, ఈ రెండింటి కలయికతోనే "ఆనందాంధ్రప్రదేశ్" సాధ్యమవుతుందని చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు. మహానాడును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

సోషల్ మీడియాలోనూ పోరాడాలి

ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. గురువారం తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న మహానాడు-2026 రెండో రోజు కార్యక్రమంలో ఆయన రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టి, సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, 1982లో ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని స్థాపించి దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించారని గుర్తుచేశారు. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే కాంగ్రెస్‌ను గద్దె దించి అధికారంలోకి వచ్చిన ఘనత టీడీపీదని అన్నారు. "సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ సిద్ధాంతాన్ని చంద్రబాబు తన పాలనలో నిజం చేసి చూపిస్తున్నారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించి, యువతను ప్రోత్సహించిన పార్టీ టీడీపీ అని తెలిపారు. పార్టీ మూడు తరాల నాయకత్వం గురించి ఆయన ఆసక్తికరంగా వివరించారు. ఎన్టీఆర్ తెలుగువారికి ఆత్మగౌరవాన్ని నేర్పితే, చంద్రబాబు "విజన్" అనే పదానికి అర్థం చెప్పి రాష్ట్రానికి ఆత్మవిశ్వాసాన్ని పెంచారని అన్నారు. ఇక నారా లోకేష్, "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" నుంచి "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లి కేవలం రెండేళ్లలో రూ. 24 లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారని ప్రశంసించారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవం అయితే, చంద్రబాబు ఆత్మవిశ్వాసం పెంచారని, ఇప్పుడు లోకేష్ మనో ధైర్యాన్ని నింపుతున్నారని అభివర్ణించారు. తమ పార్టీ మూడు తరాలుగా మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, డ్వాక్రా సంఘాలు, 33 శాతం రిజర్వేషన్లు కల్పించి వారి ఉన్నతికి పాటుపడితే, ప్రతిపక్ష పార్టీ మాత్రం మూడు తరాలుగా వేట కొడవళ్లు, కత్తులు, గొడ్డళ్ల సంస్కృతిని ప్రోత్సహించిందని ఆయన విమర్శించారు. గత 44 ఏళ్లుగా ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొని టీడీపీ నిలబడిందని, ఈసారి రాజకీయ తీర్మానంలో "సంకల్పం, కర్తవ్యం" అనే రెండు అంశాలు కీలకమని అన్నారు. రాష్ట్రానికి సుస్థిరమైన పరిపాలన అందించాల్సిన బాధ్యత, కర్తవ్యం తెలుగుదేశం పార్టీపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ మహత్తర కార్యక్రమానికి తరలివచ్చిన 15 లక్షల మంది కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు.

హనుమంత వాహనంపై దివ్య విహారం చేసిన శ్రీ గోవిందరాజస్వామి

- భక్తులకు అభయప్రదానం చేసిన గోవిందుడు
- చెక్కభజనలు, కోలాటాలతో మారుమోగిన తిరుపతి మాడవీధులు

తిరుపతి, (ఉషశ్రీ)మే 28: తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన గురువారం ఉదయం హనుమంత వాహనసేవ అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ గోవిందరాజస్వామివారు హనుమంత వాహనంపై దివ్యమంగళ స్వరూపంతో భక్తులకు దర్శనమిచ్చి అభయప్రదానం చేశారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ ఆధ్యాత్మికోత్సాహంతో సాగింది. నాలుగు మాడవీధులు గోవింద నామస్మరణలతో మారుమోగాయి. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకుని పరవశించారు. త్రేతాయుగంలో శ్రీరాముడికి పరమభక్తుడైన హనుమంతుడు భక్తి, శక్తి, శరణాగతికి ప్రతీకగా నిలిచాడని పురాణాలు పేర్కొంటున్నాయి. బుద్ధి, బలం, ధైర్యం, ఆరోగ్యం, నిర్భయత్వం, వాక్పటిమ హనుమత్స్మరణతో సిద్ధిస్తాయని విశ్వాసం. ఈ నేపథ్యంలో స్వామివారు హనుమంత వాహనంపై విహరిస్తూ భక్తులకు శరణాగతి మహిమను చాటిచెప్పారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారికి స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకాలు నిర్వహించి విశేష పూజలు చేపట్టారు. వసంతోత్సవంలో ఘనంగా జరగనుండగా, అనంతరం స్వామివారు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడవీధుల్లో విహరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఈవో వి.ఆర్. శాంతి, విజివో గిరిధర్, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, ఏవీఎవ్వో శ్రీనివాసరావు, అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

మహానాడు వేదికగా చంద్రబాబు అబద్ధాల జాతర : కామరాజ్ హరీష్

- జగన్ పేరు లేకుండా బాబు రాజకీయాలు చేయలేరు
- సూపర్-6 హామీలు ఏమయ్యాయంటూ వైసీపీ ప్రశ్న

విజయవాడ, (ఉషశ్రీ)మే 28: తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించే వేదిక కాకుండా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై విష ప్రచారం చేసే సభగా మారిపోయిందని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌ల రాజకీయ వైఖరిని ఆయన విమర్శించారు. టీడీపీకి సొంత ఎజెండా లేకపోవడంతో ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు జగన్ పేరే జపిస్తున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్ పేరు ప్రస్తావించకుండా చంద్రబాబుకు రాజకీయాలు చేయడం చేతకాదని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు భారీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం, రెండేళ్లు గడుస్తున్నా "సూపర్-6" హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని హరీష్ కుమార్ ఆరోపించారు. "తల్లికి వందనం", మహిళలకు నెలకు రూ.1500 ఆర్థిక సాయం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగ భృతి వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రజలను నమ్మించి ఓట్లు తీసుకుని ఇప్పుడు హామీలను గాలికొదిలేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసినందుకు చంద్రబాబు, లోకేష్‌లు రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను రద్దు చేసి పేదల జీవనోపాధిని దెబ్బతీశారని ఆరోపించారు. ప్రజల సమస్యలను పక్కనబెట్టి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు అయ్యే వరకు వైఎస్సార్సీపీ అసెంబ్లీ లోపలా, బయటా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటుందని, ప్రజాక్షేత్రంలో టీడీపీకి తగిన సమాధానం లభిస్తుందని కామరాజ్ హరీష్ కుమార్ హెచ్చరించారు.

ఎన్టీఆర్ తెలుగు ఆత్మగౌరవానికి ప్రతీక

ఆర్టీసీ అభివృద్ధిలో ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయం

విజయవాడ, (ఉషశ్రీ)మే 28 : తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అడ్మిన్) కె.ఎస్. బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు. ఆర్టీసీ ప్రధాన కార్యాలయం ఆర్టీసీ హౌస్‌లో గురువారం ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉద్యోగులు ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, సామాన్య ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన ఎన్టీఆర్ అనేక సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం, మహిళలకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వంటి నిర్ణయాలు ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. ఆర్టీసీ అభివృద్ధిలో కూడా ఎన్టీఆర్ కీలక పాత్ర పోషించారని, మహిళలను కండక్టర్లుగా నియమించడం, విశాలమైన బస్ స్టేషన్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వడం వంటి చర్యలు ఆయన పాలనలో జరిగాయని గుర్తుచేశారు. గుంటూరు బస్ స్టేషన్‌కు ఎన్టీఆర్ పేరు పెట్టడం ఆయన సేవలకు గుర్తింపని అన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం పార్టీ స్థాపించి తక్కువ సమయంలోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇటువంటి జయంతి వేడుకలు దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో విజిలెన్స్ డైరెక్టర్ మధు, సీఎమ్(ఎఫ్ఏ) రమణరావు, చీఫ్ మేనేజర్ (పర్సనల్) వి. శ్రీధర్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన నారాయణవనం బ్రహ్మోత్సవాలు

- కల్యాణ వేంకటేశ్వర స్వామివారి దివ్య బ్రహ్మోత్సవాలకు ఘన శ్రీకారం
- పెద్దశేష వాహనసేవతో భక్తులకు ఆధ్యాత్మికానందం

తిరుపతి, (ఉషశ్రీ)మే 28: నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ధ్వజారోహణ మహోత్సవంతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఉదయం శుభ మిధున లగ్నంలో వైఖానసాగమోక్తంగా ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ధ్వజస్తంభం వద్ద విశేష పూజలు, భేరితాడనం, ధ్వజపటారోహణం, ఆస్థానం వంటి కైంకర్యాలు భక్తిశ్రద్ధల నడుమ సాగాయి. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణలతో మారుమోగింది. అనంతరం ఉదయం స్వామివారు, అమ్మవార్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, వివిధ పండ్లరసాలతో అభిషేకాలు చేసి విశేషారాధనలు చేపట్టారు.
సాయంత్రం నిర్వహించిన ఊంజల్‌సేవ భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తగా, రాత్రి పెద్దశేష వాహనసేవ వైభవంగా జరిగింది. విద్యుద్దీపాలంకరణల మధ్య స్వామివారు పెద్దశేష వాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు.

బ్రహ్మోత్సవాల్లో ప్రధాన వాహన సేవలు

మే 28: ధ్వజారోహణం, పెద్దశేష వాహనం
మే 29: చిన్నశేష వాహనం, హంస వాహనం
మే 30: సింహ వాహనం, ముత్యపుపందిరి వాహనం
మే 31: కల్పవృక్ష వాహనం, సర్వభూపాల వాహనం
జూన్ 1: మోహినీ అవతారం, గరుడ వాహనం
జూన్ 2: హనుమంత వాహనం, గజ వాహనం
జూన్ 3: సూర్యప్రభ వాహనం, చంద్రప్రభ వాహనం
జూన్ 4: రథోత్సవం, అశ్వవాహనం, శ్రీ స్వామివారి కల్యాణోత్సవం
జూన్ 5: చక్రస్నానం, ధ్వజావరోహణం

జూన్ 4న స్వామివారి కల్యాణోత్సవం జూన్ 4వ తేదీ రాత్రి నిర్వహించే శ్రీ స్వామివారి కల్యాణోత్సవానికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం, ప్రసాదాల పంపిణీ, తాగునీరు, క్యూలైన్ల నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయాల డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండ్ కె. శ్రీనివాసులు రెడ్డి, డీఈ భాస్కర్, అర్చకులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు పనులకు బ్రేక్

- తీవ్ర ఎండలతో మరమ్మత్తుల షెడ్యూల్‌లో మార్పు
- నేటి నుంచి భక్తుల వాహనాలకు యథావిధిగా అనుమతి

ఇంద్రకీలాద్రి, (ఉషశ్రీ) మే 28: ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ఘాట్ రోడ్డు పునరుద్ధరణ పనులకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. విజయవాడ నగరాన్ని ఉక్కపోత, వడగాల్పులు వణికిస్తున్న నేపథ్యంలో ఘాట్ రోడ్డు మరమ్మత్తు పనులను కొనసాగించడం సాధ్యం కాదని ఆర్ అండ్ బీ శాఖ స్పష్టం చేసింది. దీంతో భక్తుల సౌకర్యార్థం మే 29 నుంచి ఘాట్ రోడ్డుపై వాహనాలను యథావిధిగా అనుమతించాలని దేవస్థానం నిర్ణయించింది.

భారీ ప్రణాళికతో ప్రారంభమైన పనులు: ఇంద్రకీలాద్రి టోల్ గేట్ నుంచి కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డులో పలు ప్రాంతాల్లో గుంతలు, పగుళ్లు ఏర్పడటంతో దేవాదాయ శాఖ, ఆర్ అండ్ బీ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో మే 26 నుంచి భారీ స్థాయిలో పునరుద్ధరణ పనులు ప్రారంభించారు. భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యేక ప్రణాళికతో పనులు చేపట్టగా, జూన్ 12 నాటికి పూర్తిస్థాయిలో ఆధునీకరణ పనులు ముగించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఎండలతో నిలిచిపోయిన రోడ్డు రిపేర్ పనులు: గత కొద్దిరోజులుగా విజయవాడ నగరంలో నమోదవుతున్న అత్యధిక ఉష్ణోగ్రతలు, తీవ్ర వడగాల్పులు పనులకు అడ్డంకిగా మారాయి. ఎండ తీవ్రత కారణంగా క్షేత్రస్థాయిలో కార్మికులు గంటల తరబడి పని చేయడం కష్టతరంగా మారిందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా బిటుమిన్, కెమికల్ మిక్సింగ్‌తో చేపట్టే రోడ్డు మరమ్మత్తు పనులు ఇలాంటి అధిక ఉష్ణోగ్రతల్లో నిర్వహిస్తే నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని ఆర్ అండ్ బీ ఇంజినీరింగ్ అధికారులు హెచ్చరించారు.

మరిన్ని పగుళ్ల ప్రమాదం: తీవ్రమైన వేడి కారణంగా కొత్తగా వేసే రోడ్డు పొరల్లో మరిన్ని పగుళ్లు ఏర్పడే అవకాశం ఉందని సాంకేతిక నిపుణులు అభిప్రాయపడినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శాశ్వత మరమ్మత్తు పనులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆర్ అండ్ బీ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవస్థానం అధికారులకు అధికారిక లేఖ ద్వారా తెలియజేశారు.

భక్తుల ఇబ్బందులు దృష్టిలో నిర్ణయం: ప్రస్తుతం భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఘాట్ రోడ్డును తాత్కాలికంగా మరమ్మత్తు చేసి వాహనాల రాకపోకలకు అనుకూలంగా మార్చుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా వేసవి సెలవులు, వారాంతాలు, అమ్మవారి దర్శనానికి పెరుగుతున్న భక్తుల రద్దీ నేపథ్యంలో వాహనాల నిలుపుదలపై తీవ్ర అసౌకర్యం తలెత్తకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

రోజూ వేలాదిగా భక్తుల రాక: ఇంద్రకీలాద్రికి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు వ్యక్తిగత వాహనాలు, ఆటోలు, ట్యాక్సీలు, బస్సుల ద్వారా చేరుకుంటుంటారు. ఇటీవల ఘాట్ రోడ్డు మూసివేత కారణంగా కొండపైకి చేరుకునేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలతో వచ్చే కుటుంబాలు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాల్సి రావడంతో అసౌకర్యం వ్యక్తమైంది.

నేటి నుంచి యథావిధిగా వాహనాల అనుమతి: మే 29 ఉదయం నుంచి ఘాట్ రోడ్డుపై అన్ని రకాల వాహనాలను యథావిధిగా అనుమతిస్తున్నట్లు దేవస్థానం ప్రకటించింది. వాతావరణ పరిస్థితులు అనుకూలించిన వెంటనే శాశ్వత పునరుద్ధరణ పనుల కొత్త షెడ్యూల్‌ను ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. భక్తులు, వాహనదారులు దేవస్థానం సిబ్బందికి సహకరించి ట్రాఫిక్ నియంత్రణ సూచనలు పాటించాలని కార్యనిర్వహణాధికారి విజ్ఞప్తి చేశారు.

మహిళలకు 33 శాతం టిక్కెట్లు ఇస్తామని లోకేష్ ప్రకటన పట్ల హర్షం

విశాఖ పట్నం, మే 28, ఉష శ్రీ. పార్లమెంట్, శాసనసభకు టీడీపీ తరపున పోటీ చేసే అభ్యర్థుల్లో మహిళలకు 33 శాతం టిక్కెట్లు ఇస్తామని టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రకటన పట్ల విశాఖ పట్నం పార్లమెంట్ టిడిపి ప్రెసిడెంట్ చోడే వెంకట పట్టాభిరాం హర్షం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన టీడీపీ మహానాడు సందర్భంగా నగరంలోని 20వ వార్డు పెదవాల్తేరు 8వ క్లస్టర్ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ స్థాపించిన దగ్గర నుంచి మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ వారి అభిమానాన్ని చూరగొంటున్నా మన్నారు. పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు పాసైనా, లేక పాస్ కాకపోయినా చట్ట సభలకు పోటీ చేసే అభ్యర్థులకు టీడీపీ ఇచ్చే పార్టీ టిక్కెట్లలో మహిళకు తప్పనిసరిగా 33 శాతం కేటాయిస్తామని లోకేష్ ప్రకటించడం మహిళాభివృద్ధి పట్ల టీడీపీకి ఉన్న చిత్తశుద్ధిని తెలియ చేస్తుందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకి ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్న ఘనత తమ ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పట్నం పార్లమెంట్ టిడిపి కార్యదర్శి లొడగల కృష్ణ, క్లస్టర్ 8 పరిశీలకులు శివరామ కృష్ణ, 20వ వార్డు టీడీపీ అధ్యక్షుడు కంభాపు శివారెడ్డి, టీడీపీ నాయకులు బొట్టా నిరంజన సాయి, పి.వాసు, పాలకొల్లు మురళి, సత్యన్నారాయణ, మహిళా నాయకురాలు బైరెడ్డి రాజ్యలక్ష్మి, మదీనా తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్

పార్వతీపురం, ఉష శ్రీ జి ఎస్ ఆర్ సి హెచ్ మూర్తి మే 28 : ముస్లిం సోదరుల పవిత్ర పండుగ బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) ను పురస్కరించుకుని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి జిల్లా ప్రజలందరికీ, ముఖ్యంగా ముస్లిం సోదర సోదరీమణులకు, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్యాగానికి, భక్తికి, సమానత్వానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర పండుగ జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, సౌభాగ్యం, మరియు ప్రశాంతతను నింపాలని కోరుకున్నారు. అల్లాహ్ కరుణాకటాక్షాలతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, మరియు ఉజ్వలమైన భవిష్యత్తు లభించాలని ప్రార్థించారు. సమాజంలో పరస్పర ప్రేమ, కరుణ, మరియు త్యాగనిరతి పెంపొందాలని, అందరూ సోదరభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. ?జిల్లా ప్రజలందరి ఇళ్లల్లో ఈ పండుగ వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ, కలెక్టర్ గారు మరోసారి అందరికీ "ఈద్ ముబారక్" తెలియజేశారు.

పేద గర్భిణిలకు కార్పొరేట్ స్థాయి వైద్యం

- గుంటూరు జీజీహెచ్‌లో అత్యాధునిక మాతా–శిశు సూపర్ స్పెషాల్టీ సేవల ప్రారంభం...
- రూ.127 కోట్లతో 600 పడకల భారీ బ్లాక్‌లో శస్త్ర చికిత్సలు షురూ

అమరావతి, (ఉషశ్రీ)మే 28: పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్రంలోనే తొలిసారిగా గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో మహిళలు, గర్భిణులు, నవజాత శిశువులు, చిన్నారుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన "మాతా–శిశు సంరక్షణ సూపర్ స్పెషాల్టీ బ్లాక్"లో అత్యాధునిక శస్త్ర చికిత్సలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోని సౌకర్యాలతో రూ.127 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ భారీ వైద్య సముదాయంలో తొలి రోజు రెండు క్లిష్ట శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించారు.

10 అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు సిద్ధం : మహిళల మాతృత్వానికి సంబంధించిన క్లిష్టమైన శస్త్ర చికిత్సల కోసం ఏడు ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లను సిద్ధం చేశారు. అదనంగా శిశువులు, పిల్లల వైద్య అవసరాల కోసం మరో మూడు ప్రత్యేక ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేశారు. ఆధునిక వైద్య పరికరాలు, సాంకేతిక సదుపాయాలతో ఈ థియేటర్లను సిద్ధం చేయడం విశేషం.

రూ.100 కోట్లు జింఖానా నుంచి... రూ.27 కోట్లు ప్రభుత్వ నుంచి: డాక్టర్ కనూరి–జింఖానా ఆధ్వర్యంలో నిర్మించిన ఈ సూపర్ స్పెషాల్టీ బ్లాక్ నిర్మాణానికి జింఖానా సంస్థ రూ.100 కోట్లు వ్యయం చేయగా, అత్యాధునిక మెషిన్లు, పరికరాల కొనుగోలుకు ప్రభుత్వం అదనంగా రూ.27 కోట్లు ఖర్చు చేసింది. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవతో ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తయిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ తెలిపారు.

పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం: ఐదు అంతస్తుల్లో విస్తరించిన ఈ బ్లాక్‌లో మొత్తం 600 పడకలు ఏర్పాటు చేశారు. ఇందులో 300 పడకలు గైనిక్ విభాగానికి, 120 పడకలు నవజాత శిశువులకు, 180 పడకలు 12 ఏళ్లలోపు చిన్నారుల కోసం కేటాయించారు. లక్షల రూపాయల వ్యయంతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో అందే చికిత్సలను ఇక్కడ పేదలకు పూర్తిగా ఉచితంగా అందించనున్నారు.

డెలివరీ థియేటర్ల పక్కనే శిశు సంరక్షణ కేంద్రం: అత్యవసర సిజేరియన్‌లు, గర్భసంచి తొలగింపు, అండాశయ సిస్ట్ శస్త్ర చికిత్సలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, రక్తస్రావం వంటి అత్యవసర ప్రసూతి కేసులకు తక్షణ చికిత్స అందించేందుకు అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉంచారు. ప్రసవం జరిగిన వెంటనే నవజాత శిశువుకు అవసరమైన చికిత్స అందించేందుకు డెలివరీ థియేటర్ల పక్కనే "స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్" ఏర్పాటు చేశారు. ఇతర ఆసుపత్రుల్లో లేని ఈ ప్రత్యేక సదుపాయం శిశువుల ప్రాణాలను కాపాడడంలో కీలకంగా మారనుంది.

రాష్ట్రంలోనే అరుదైన 'టోటల్ బాడీ కూలింగ్' మెషిన్లు: పుట్టిన వెంటనే ఏడవని శిశువుల్లో మెదడు దెబ్బతినకుండా కాపాడేందుకు ఉపయోగించే "టోటల్ బాడీ కూలింగ్ మెషిన్లు" నాలుగు ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ తరహా సదుపాయం రాష్ట్రంలోని చాలా ఆసుపత్రుల్లో లేదని వైద్యులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో శిశువులు నిమిషానికి 120 సార్లు శ్వాస తీసుకునేలా సహకరించే 10 హై ఫ్రీక్వెన్సీ వెంటిలేటర్లు కూడా అందుబాటులో ఉంచారు.

త్వరలో ఐవీఎఫ్ చికిత్సలు కూడా: భవిష్యత్తులో ఈ సూపర్ స్పెషాల్టీ బ్లాక్‌లో ఐవీఎఫ్ చికిత్సలను కూడా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు గైనిక్ విభాగాధిపతి డాక్టర్ అరుణ వేము తెలిపారు. మాతా–శిశు సంరక్షణలో ఈ ఆసుపత్రి రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

క్లిష్ట కేసులకు రిఫరల్ సెంటర్‌గా జీజీహెచ్ : రాష్ట్రవ్యాప్తంగా క్లిష్టమైన గర్భిణి, శిశు వైద్య కేసులకు గుంటూరు జీజీహెచ్ రిఫరల్ సెంటర్‌గా సేవలందించనుంది. ప్రస్తుతం ఆసుపత్రిలో ఏడుగురు గైనిక్ ప్రొఫెసర్లు, ఆరుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు, 18 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 60 మంది పీజీ వైద్య విద్యార్థులు, ముగ్గురు సీనియర్ రెసిడెంట్లు సేవలందిస్తున్నారు. ఆవశ్యకతలకు అనుగుణంగా మరిన్ని వైద్య సిబ్బంది నియామకాలకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అధికారులు వెల్లడించారు

చేనేత కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 130వ జయంతి వేడుకలు

అంబాజీపేట, మే 28 (ఉష శ్రీ): మండల పరిధిలోని కె.పెదపూడి గ్రామంలో చేనేత కార్మికుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 130వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ అభిమానులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో పృద్వి శ్రీనివాస్, కొండా సూర్యరావు, కొండా మల్లేష్, ఏకుల బ్రహ్మానందం, రాయపూడి సత్యనారాయణ , బల్ల రాజు, కాసిన అనంతరావు కాసిన ముక్తేశ్వరరావు కూర్మ కృష్ణరాజు అధిక సంఖ్యలో చేనేత కార్మికులు పాల్గొన్నారు.

జగన్‌ది ముమ్మాటికీ గొడ్డలి పార్టీయే: ఎమ్మెల్యే వసంత మైలవరం

ఎన్టీఆర్ జిల్లా, మైలవరం, (ఉషశ్రీ)మే 28: జగన్మోహన్ రెడ్డిది ముమ్మాటికీ గొడ్డలి పార్టీయేనని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం మైలవరంలో నిర్వహించిన టీడీపీ వర్చువల్ మహానాడులో పాల్గొన్న ఆయన, అన్న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలోని 11 క్లస్టర్లలో వర్చువల్ మహానాడులు భారీ ఎత్తున విజయవంతమయ్యాయని తెలిపారు. విస్తృతస్థాయి సమావేశాల పేరుతో వైఎస్ జగన్ ప్రజలను భయపెట్టాలని చూస్తున్నాడని, అలాంటి వ్యాఖ్యల వల్ల టీడీపీకి ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా తెలుగుదేశం పార్టీ అప్రతిహారంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో జగన్ కుటుంబం పాత్ర ఉందని ఆరోపించిన వసంత, సొంత తల్లి, చెల్లిని దూరం పెట్టిన జగన్ ఇప్పుడు ప్రజల కోసం పాదయాత్రలు, నిరసనలు చేయడం విడ్డూరమన్నారు. ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చిన ప్రజలను పట్టించుకోకుండా ప్యాలెస్‌లు, హెలికాప్టర్లకే పరిమితమయ్యాడని ఎద్దేవా చేశారు. తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశమైతే, ప్రజలను దోచుకోవడానికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిందని ఆరోపించారు. జగన్ పర్సనల్ సెక్రటరీ వద్ద లభించిన రూ.20 కోట్ల వ్యవహారంపై కూడా ప్రశ్నలు లేవనెత్తారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి రూ.155 కోట్ల ప్రమాద బీమా సౌకర్యం కల్పించామని, తల్లిదండ్రులను కోల్పోయిన కార్యకర్తల పిల్లలకు ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. "జోహార్ ఎన్టీఆర్.. జై తెలుగుదేశం.. జై చంద్రబాబు.. జై లోకేష్" నినాదాలతో వర్చువల్ మహానాడు ముగిసింది.

విశాఖలో ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

విశాఖపట్నం, మే28, ఉష శ్రీ. బీచ్ రోడ్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, అనంతరం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు,విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు విశాఖ జిల్లా టిడిపి అధ్యక్షులు పట్టాభి రామ్, టిడిపి నాయకులు. విశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూలి దేశ రాజకీయాలలో టిడిపి కీలక పాత్ర పోషిస్తుంది. అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కు ఇచ్చిన తరువాత మార్పు మోదలైంది. సీఎం చంద్రబాబు తీసుకువచ్చిన ఎస్ హెచ్ జి గ్రూప్ లు మహిళల అభివృద్ధి లో కీలక పాత్ర పోసిస్తున్నాయి. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు తీసుకువస్తే కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. బిల్లు తో సంబంధం లేకుండా టీడీపీ లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కలిపిస్తూ తీర్మానం చేశారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. మారుమూల గ్రామం నుంచి వచ్చి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు.సినిమాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ బిరుదును పొందారు. ఎన్టీఆర్ 1982 లో టిడిపి పార్టీని స్థాపించారు. 100 ఏళ్ళు చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ ను కుకటివేళ్ళతో ప్రకలించి విజయం సాధించారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదం తో ముందుకు వెళ్లారు. ప్రజలు కు ఇచ్చిన ప్రతి మాట ను నిలబెట్టుకున్నారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. సీఎం చంద్రబాబు సారధ్యంలో ఏపీ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంది. లోకేష్ కార్యకర్తలకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారు. హైబ్రిడ్ విధానంలో మహానాడు దిగ్విజయంగా జరుగుతుంది. టీడీపీ లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీర్మానం చేశారు. ఎన్టిఆర్ ఆశయాలను, సిద్ధాంతలను ముందుకు తీసుకువెళ్తాము. టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు చోడే వెంకట్ పట్టాభి రామ్ మాట్లాడుతూలి తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి ఎన్టిఆర్. తెలుగుదేశం పార్టీ అంటే ఒక చరిత్ర. ఎన్టిఆర్ పాలన లో అనేక మార్పులను తీసుకువచ్చారు. ఎన్టీఆర్ ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగిస్తాం.ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు విశాఖ జిల్లా టిడిపి అధ్యక్షులు చోడే వెంకట పట్టాభి రామ్, విశాఖ ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, మాజీ వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ అక్రమాని విజయనిర్మల, జిల్లా నాయకులు బైరెడ్డి పోతం రెడ్డి, అనసూరి మధు, నక్క కనకరాజు, ఆళ్ల శ్రీనివాసరావు, ఎర్నాగుల జగదీష్, ఎస్ సతీష్ కుమార్, చెట్టుపల్లి గోపి, కొల్లి చిరంజీవి, ఏడుకొండలు కొల్లి, తాడి వేణుకుమారి, ఉరుకుటి పైడ్రాజు, నడిగట్ల శంకర్రావు, ఉసిరికాయల డిల్లి ఈశ్వరి, రామారావు తదితరులు పాల్గొన్నారు,

ఆక్వా రంగ స్థిరత్వానికి పారదర్శక విధానాలే పరిష్కారం

ఫీడ్, సీడ్ నాణ్యతపై కఠిన పర్యవేక్షణ : మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి, (ఉషశ్రీ)మే 28: రాష్ట్రంలో ఆక్వాకల్చర్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆక్వా రైతులు, ఫీడ్ తయారీదారులు, ఎగుమతిదారులు, పరిశ్రమ ప్రతినిధులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. శ్రింప్ ఫీడ్ ధరల పెరుగుదల, ముడి పదార్థాల కొరత, రైతులపై పెరుగుతున్న వ్యయభారం, ఎగుమతుల సవాళ్లు వంటి అంశాలపై ప్రభుత్వం సమగ్రంగా చర్చించిందన్నారు. వేసవి పంట సమయంలో ఫీడ్ ధరల పెంపు రైతులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, అదే సమయంలో పరిశ్రమ కూడా ముడి పదార్థాల ధరల పెరుగుదలతో ఒత్తిడిని ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా పరిశ్రమ నిలదొక్కుకునేలా సమతుల్య నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఫీడ్, సీడ్ నాణ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, సీసీటీవీ ఆధారిత హ్యాచరీ పర్యవేక్షణ, సీడ్ ట్రేసబిలిటీ, ఐఓటీ ఆధారిత మానిటరింగ్ వంటి సాంకేతిక చర్యలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. జీఎం సోయా దిగుమతులు, ఫిష్ మీల్ లభ్యత, దిగుమతి లైసెన్సులు, ఎగుమతి పోటీతత్వం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపనున్నట్లు వెల్లడించారు. ఆక్వా రైతుల సంక్షేమం, ఫీడ్ పరిశ్రమ స్థిరత్వం, ఎగుమతుల వృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందని, అన్ని భాగస్వాములు పరస్పర సహకారంతో ముందుకు రావాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమరెడ్డి, రైతు సంఘాలు, ఫీడ్ తయారీదారులు, ఎగుమతిదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంకల్పం 2.0లో ప్రజలకు అవగాహన

పార్వతీపురం ఉష శ్రీ ప్రతినిధి జి ఎస్ ఆర్ సి హెచ్ మూర్తి, మే 28:- పార్వతీపురం రూరల్ సిఐ రంగనాథ్ సంకల్పం 2.0 కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అడ్డాపుసిల జంక్షన్ వద్ద గురువారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పార్వతీపురం రూరల్, కొమరాడ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు మరియు సిబ్బంది కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, మహిళలపై నేరాల నివారణ, సైబర్ మోసాల పట్ల అప్రమత్తత, రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యత, బాల్య వివాహాల నిర్మూలన వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు పంచుకోవద్దని, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మహిళలు, బాలికల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత పాల్గొని పోలీసుల సూచనలను ఆసక్తిగా విన్నారు.

మహానాడు వేడుకల్లో భారీగా పాల్గొన్న మహిళలు

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్

పామూరు పట్టణంలోని పదవ క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక శేష మహల్ నందు నిర్వహించిన మహానాడు కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన మహిళా శ్రేణులు. మహానాడు సందర్భంగా పామూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టిడిపి జెండాను పామూరు మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, ఆవిష్కరించారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం తెలుగుదేశం పార్టీ మండల మహిళా ప్రధాన కార్యదర్శి రజియా మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక మైలురాయిగా వారు అభివర్ణించారు. మహిళలకు గౌరవాన్ని ఆత్మ స్థైర్యాన్ని అందించింది తెలుగుదేశం పార్టీయేనని మహిళలు నేత స్పష్టం చేశారు. ప్రత్యర్థుల దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, పార్టీ బలోపేతానికి మహిళలంతా సైనికుల పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

ఇబ్రహీంపట్నంలో 'కృష్ణవేణి నదీ నవహారతులు' పునఃప్రారంభం

ఇంద్రకీలాద్రి , (ఉషశ్రీ)మే 28: ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం (ఫెర్రీ ఘాట్) వద్ద 'కృష్ణవేణి నదీ నవహారతులు' కార్యక్రమాన్ని జూన్ 5 నుంచి వైభవంగా పునఃప్రారంభించనున్నట్లు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సనాతన ధర్మ ప్రచారం, టెంపుల్ టూరిజం అభివృద్ధి లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. నవహారతులను శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు సమర్పించాలని ఆలయ స్థానాచార్యులు, వైదిక కమిటీకి ఈవో వి.కె. శీనా నాయక్ ఆదేశాలు జారీ చేశారు. పవిత్ర సంగమం వద్ద ఏర్పాట్లపై దేవస్థానం అధికారులు, ఇంజినీర్లు, వైదిక కమిటీతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, జూన్ 2లోపు సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. భక్తులు, పర్యాటకులను ఆకట్టుకునేలా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అత్యంత ప్రతిష్టాత్మకంగా నవహారతుల కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులకు ఈవో ఆదేశించారు.

దేశ ప్రగతికి జనగణన గణాంకాలే పునాది

ఎన్టీఆర్ జిల్లా, (ఉషశ్రీ)మే 28: జనగణన--2027కు సంబంధించిన ఇళ్ల జాబితా, గృహ గణన కార్యక్రమం జిల్లాలో అత్యంత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. దేశ ప్రగతికి, సమగ్ర ప్రణాళికా రూపకల్పనకు జనగణన గణాంకాలు కీలక పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. గురువారం విజయవాడ గ్రామీణ మండలం కొత్తూరు తాడేపల్లిలో కొనసాగుతున్న హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జనగణన సిబ్బంది ఇంటింటికీ వెళ్లే సమయంలో ప్రజలు పూర్తి, సరైన వివరాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. సిబ్బంది అత్యంత కచ్చితత్వంతో, దోషరహితంగా డేటా నమోదు చేయాలని సూచించారు. జనగణన ద్వారా సేకరించే గణాంకాలు సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి, గృహ నిర్మాణం తదితర రంగాల్లో ప్రభుత్వ భవిష్యత్ కార్యాచరణకు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ వివరించారు. ప్రజల సహకారంతోనే సమగ్ర గణాంకాలు సిద్ధమవుతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అధికారులు స్పెషల్ డ్రైవ్ ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారని, హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్ ముగింపు దశలో ఉండటంతో అధికారులు, సిబ్బంది సమన్వయంతో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్న నగర పోలీస్ కమిషనర్

విజయవాడ,(ఉషశ్రీ)మే 28: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ, కళాప్రపూర్ణ డా. నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర బాబు ఐపీఎస్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, 1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరులో జన్మించిన ఎన్టీఆర్ పట్టుదల, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. తెలుగు జాతికి, తెలుగు భాషకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన మహానటుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారన్నారు. 44 ఏళ్ల సినీ జీవితంలో చారిత్రక, జానపద, సాంఘిక, పౌరాణిక చిత్రాల్లో నటించి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా పేరు గడించారని తెలిపారు. ఎన్టీఆర్ క్రమశిక్షణ, నైతిక విలువలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాజకీయ రంగంలోనూ ఎన్టీఆర్ ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, ఆయన దూరదృష్టి నాయకత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై చెరగని ముద్ర వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ కార్యాలయ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ సౌకర్యాలపై ఈవో శీనా నాయక్ పరిశీలన

ఇంద్రకీలాద్రి, (ఉషశ్రీ)మే 28: వేసవి రద్దీ నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై భక్తులకు శ్రీ దుర్గామల్లేశ్వరుల దర్శనం సులభంగా కల్పించేందుకు దేవస్థానం ప్రత్యేక చర్యలు చేపట్టింది. క్యూ లైన్ల క్రమబద్ధీకరణ, రద్దీ నియంత్రణపై దేవస్థానం సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. దేవస్థానం ఈవో వి.కె. శీనా నాయక్ గురువారం దుర్గాస్నాన ఘాట్, ఘాట్ రోడ్ పనులు, కనకదుర్గానగర్ ప్రాంతాల్లో భక్తులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. క్లోక్ రూమ్, చెప్పుల స్టాండ్ వద్ద భక్తులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. దుర్గాఘాట్ వద్ద హాకర్లు అధిక ధరలు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల ప్రారంభించిన మరుగుదొడ్లను పరిశుభ్రంగా నిర్వహించాలని సూచించారు. ఘాట్ రోడ్ మూసివేతతో కనకదుర్గానగర్ వైపు భక్తులు, వాహనాల రద్దీ పెరిగిన నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. ఆర్టీసీ ఆధ్వర్యంలో నడుస్తున్న దేవస్థానం బస్సులను కూడా ఈవో పరిశీలించారు.

మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు

జీలుగుమిల్లి (ఉష శ్రీ) మండల కేంద్రంలో నిర్వహిస్తున్న క్లస్టర్5 పరిధిలో మహానాడు రెండో రోజు టిడిపి మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ ఎన్టీఆర్ 103 వజయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు సమర్పించి న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసరావు పోలవరం నియోజకవర్గ అబ్జర్వర్ కోళ్ల నాగేశ్వరరావు. స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కేక్ కట్ చేసి ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు 9 నెలల కాలంలో అధికారం చేపట్టి పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వంలో పోలవరం నియోజకవర్గం లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకెళుతుందని ఆయన అన్నారు. మండల క్లస్టర్ ఇంచార్జ్ మండల క్లస్టర్ ఇంచార్జ్ ఎంపీటీసీ నాలి శ్రీను. సొసైటీ డైరెక్టర్ వెలగల అజయ్. తోట బాలు. గూడెల్లి లక్ష్మీనారాయణ. సీనియర్ నాయకులు ఆళ్ల అంజయ్య. పులుమోలు శివాజీ. ఈడుపుగంటి అచ్యుతరావు. ముప్పిడి సురేష్ రెడ్డి. జాస్తి సత్తిబాబు. చాపా రవి. . గారపాటి శ్రీను. మరీదు పండు . ఆకి రెడ్డి ప్రభాకర్ రావు. పానుగంటి శ్రీను .కోళ్ల నాగేశ్వరరావు . సిరి బత్తుల మధు. దొంగ మురళి . పీతల నాగేశ్వరరావు. ఉండవల్లి కిరణ్. సుంకవల్లి రాజేష్ చౌదరి. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. .

అన్న నందమూరి ఆశయ సాధనలో మహిళలకు 33% రిజర్వేషన్ అమలు దిశగా సీఎం చంద్రబాబు కృషి: ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

పార్వతీపురం ఉష శ్రీ ప్రతినిధి జి ఎస్ఆర్ సిహెచ్ మూర్తి మే 28:- మహానాడు రెండో రోజు కార్యక్రమంలో పార్వతిపురం నియోజకవర్గ శాసనసభ్యులు భోనలు విజయ్ చంద్ర మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను కొనసాగిస్తూ మహిళల సాధికారతకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. పార్వతీపురం మండలం లక్ష్మీనారాయణపురం, సీఎస్ఎన్ కళ్యాణమండపం, వెంకంపేట పంచాయతీ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మహానాడు రెండో రోజు కార్యక్రమంలో భాగంగా జరిగిన ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిన మహానేత ఎన్టీఆర్ మహిళల అభివృద్ధి కోసం తీసుకొచ్చిన ఆస్తి హక్కు చట్టం దేశ రాజకీయ చరిత్రలో చిరస్మరణీయ సంస్కరణగా నిలిచిందన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం ఎన్టీఆర్ చూపిన మార్గంలోనే తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. అదే స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తెలుగుదేశం పార్టీ మహానాడులో హామీ ఇచ్చిందని, పార్లమెంట్‌లో చట్టం అమలులోకి రాకముందే మహిళల రాజకీయ సాధికారత కోసం పార్టీ కట్టుబడి పనిచేస్తోందన్నారు. త్వరలోనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ చట్టరూపం దాల్చే దిశగా చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, అవమానాలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే తెలుగుదేశం పార్టీని మరింత బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పసుపు జెండాతో మార్మోగిన ఇందుకూరుపేట

ఉష శ్రీ ప్రతినిధి వెంకట్ 27-05-2025, దేవీపట్నం, ఇందుకూరుపేట: పసుపు జెండాలతో ఇందుకూరుపేట మంగళవారం కొత్త జోష్‌ను చూసింది. మండల మహానాడు కార్యక్రమం కార్యకర్తల కదలికతో దద్దరిల్లింది. క్లస్టర్ ఇంచార్జి ముచ్చు వీర వెంకట సత్యనారాయణ పర్యవేక్షణలో, మండల అధ్యక్షులు చంటిబాబు ఆధ్వర్యంలో మహానాడును అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఉదయం నుంచే పల్లెపల్లె నుంచి కార్యకర్తలు బైక్ ర్యాలీలుగా, వాహనాల్లో పోటెత్తారు. గ్రామమంతా తోరణాలు, జెండాలతో పండుగ వాతావరణం నెలకొంది. సభా ప్రాంగణంలో భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి కాన్ఫరెన్స్‌ను లైవ్‌లో ప్రసారం చేశారు. ముఖ్యమంత్రి ప్రసంగం విన్న కార్యకర్తలు ఉత్సాహంతో ఈలలు, చప్పట్లతో హోరెత్తించారు. వేదికపై నాయకులు పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

రాబోయే రోజుల్లో మరింతగా ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని సూచించారు. నాయకుల ప్రసంగానికి కార్యకర్తల నుంచి అపూర్వ స్పందన వచ్చింది.

తెలుగుదేశం పార్టీ సేవలు : తెలుగుదేశం పార్టీ ఇప్పటివరకు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోంది. పేదలకు పక్కా ఇళ్లు, రైతులకు రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు ఆర్థిక చేయూత, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది. చంద్రన్న బీమా, అన్న క్యాంటీన్లు, రైతు భరోసా వంటి పథకాలతో ప్రజల గుండెల్లో నిలిచింది. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగించిన ఘనత టీడీపీదే. కార్యకర్తల శ్రమ, నాయకత్వం చొరవతో పల్లెపల్లెలో పసుపు జెండా రెపరెపలాడుతోంది. పార్టీ కోసం ఎండను కూడా లెక్కచేయని కార్యకర్తల స్ఫూర్తి అందరినీ ఆకట్టుకుంది. కార్యకర్తలకు ఎటువంటి లోటు రాకుండా నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. మధ్యాహ్నం వందలాది మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. నాయకులు స్వయంగా వడ్డించి కార్యకర్తలకు ఆతిథ్యం ఇచ్చారు. కడుపు నిండా తిని కార్యకర్తలు నాయకత్వానికి జేజేలు పలికారు. క్రమశిక్షణ, కార్యకర్తల తెగువతో జరిగిన ఈ మహానాడు దేవీపట్నం మండలంలో పార్టీ పటిష్టతను చాటింది. కార్యక్రమ విజయంతో మండల నాయకత్వంపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

ఈ కార్యక్రమం లో కొత్తపల్లి అన్నారం, మంద్రు మధుసూదన్ రావు, తైలం గంగాధర్,పుట్టాలి మల్లేష్,మగపుబాబురావు,మరిశెట్ల బుజ్జిబాబు,తదుపరి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

రెండవ పంటకు సంబంధించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా ధాన్యం

కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ నిరసన

ఇంకోవైపు మారుతున్న వాతావరణ పరిస్థితులు వల్ల తప్పని పరిస్థితిలో మధ్య దళారులకు ధాన్యం అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది కేవలం ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం కొనుగోలు చేసే నాధుడే లేకపోవడం మధ్య దళారులకు అతి. తక్కువ రేట్ కి ధాన్యాన్ని అమ్ముకొనే పరిస్థితి ఏర్పడుతుంది రెండవ పంట లో దాన్యం బాగా పండిన నేపథ్యంలో కనీసం ధాన్యం కొనుగోలు చేసేందుకు ఎటువంటి చర్యలు సివిల్ సప్లై అధికారులు జిల్లాలో చేపట్టకపోవడం చాలా దారుణం అన్నారు. ప్రతి ఏడాది ఇలా ధాన్యం ఈ సీజన్లో కొనుగోలు చేయకపోవడం దళారులకు అమ్ముకొని రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇది ఇలా జరిగితే మన మన్యం జిల్లాలో జెడి గారు గాని సివిల్ సప్లై డిఎం గారు గాని కనీసం రైతుల వద్దకు వెళ్లి రెండవ పంట పండించిన ధాన్యాన్ని పరిశీలించటం గాని అలాగే ఇలాంటి సందర్భంలో మన జిల్లాలో ఇప్పటకీ రెండవ పంట ఎన్ని ఎకరాలు వేశారు దీనికి తగ్గట్టుగా కొనుగోలు కేంద్రలు ఎక్కడ ఏర్పాటు చేశారని అనే సమాచారం అధికారుల దగ్గర ఉందా అని ప్రశ్నిస్తున్న ఈ సీజన్లో పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు కొనుగోలు చేసి రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. కాబట్టి వెంటనే పౌర సరఫరాల శాఖ మంత్రి మనోహర్ గారు ఈ విషయంలో దృష్టి పెట్టి పార్వతపురం మన్యం జిల్లాలో రెండవ వరి పంట పండించిన రైతులకి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి భరోసా కల్పించాలని అలా చేయకపోతే భవిష్యత్తులో ఈ రెండవ పంట ధాన్యాన్ని పండించిన రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు కొల్లి సాంబమూర్తి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్

పార్వతీపురం ఉష శ్రీ జ.ఎస్ ఆర్ సిహెచ్ మూర్తి మే28:- పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం గంగ రేగువలస గ్రామంలో కళ్ళల్లో ఎండబెట్టిన ధాన్యాన్ని పరిశీలన చేసిన అనంతరం అక్కడే నిరసన కార్యక్రమం రైతులతో కలిసి చేయడం జరిగింది కొమరాడ మండలంలో రబీ సీజన్లో రెండో పంట ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 100 కేజీలు 2400కు కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ కొమరాడ మండల కన్వీనర్ కొల్లి సాంబమూర్తి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సాంబమూర్తి మాట్లాడుతూ రైతే రాజు రైతే ఈ దేశానికి వెన్నెముక అని చెప్పుకుంటున్న పాలకలకు మాత్రం రైతు కష్టాలను తీర్చడంలోనూ రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధర కల్పించడంలోనూ శి త్త శు ద్ధి కనిపించడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు కొన్ని జిల్లాలకు కొనుగోలు కేంద్రాలు ఇవ్వడం మరికొన్ని జిల్లాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇవ్వకపోవడం చాలా అన్యాయమని ఇలాంటి సందర్భంలో రైతు కష్టాన్ని దళారులు దోచుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రతి ఏడాది కంటే ఈ ఏడాది మన్యం జిల్లాలో రెండవ పంట ధాన్యం అధికంగా సాగు చేశారని దీనితో దిగుబడి కూడా అదే విధంగా వచ్చిందని అన్నారు. అయితే ఈ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం కనీసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం అలాగే ఒకవైపు ఏనుగులు భయం ఇంకోవైపు వాతావరణం భయంతో దీన్నే ఆసరాగా చేసుకొని దళారులు అతి తక్కువ రేటుకు 84 కేజీలు ధాన్యం 1300 కి ఇస్తావా 1400 కి ఇస్తావా అంటూ రైతులకు ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉందని అలాగే మధ్య దళారులకు తప్పని పరిస్థితుల్లో అమ్మడం వల్ల మధ్య దళారులు ధాన్యాన్ని కొనుగోలు చేసి సొమ్ము దోచుకునే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో . 84 కేజీల ధాన్యం కేవలం 1300 వందల రూపాయల నుండి 1400 రూపాయలు మధ్య దళారులు కొనుగోలు చేయడం రైతు శ్రమని పూర్తిగా దోచుకునే పరిస్థితి కనిపిస్తుంది ఎందుకంటే రైతుల తప్పని పరిస్థితుల్లో ఒకవైపు ఏనుగుల భయం

టీడీపీ కి దూరంగా ఉన్నా.. "అన్న" విధానాలకు కట్టుబడి ఉన్నా

- తప్పు ఎవరు చేసినా ప్రశ్నించే నైజం ఎన్టీఆర్ నుంచే అలవరింది
- తన ఆఖరి రక్తపు చుక్క వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం
- ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్

విశాఖపట్నం, ఉష శ్రీ: తాను తెలుగు దేశం పార్టీకి దూరంగా ఉన్నప్పటికీ.. తెలుగు దేశం విధానాలకు ఎల్లపుడూ కట్టుబడి ఉంటానని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ అన్నారు. తెలుగు జాతి ఆత్మ గౌరవం, విశ్వ విఖ్యాత నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత నందమూరి తారక రామారావు 103వ జయంతిని గురువారం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించారు. ఇదే క్రమంలో విశాఖ సాగర తీరంలోని (ఆర్కే బీచ్) ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి బి.వి.రామ్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరికీ కూడు, గూడు, ఉపాధి కల్పించాలన్న అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితోనే తెలుగు శక్తి కృషి చేస్తోందన్నారు. తప్పు ఎవరు చేసినా ప్రశ్నించే నైజం తనకు ఎన్టీఆర్ నుంచే అలవరిందన్నారు. గతంలో వైసీపీని తప్పుదాలను ఎలా ఎండగట్టానో.. ప్రస్తుతం తెలుగు దేశం తప్పులను కూడా వ్యతిరేకిస్తున్నానని తెలిపారు. గతంలో తెలుగు దేశం పార్టీ నాదే అని భావించాను.. పార్టీ కష్ట కాలంలో నాటి ప్రజా కంటక వైసీపీ పై పోరాటాలు చేశాను. కానీ ఏనాడూ పదవుల కోసం పాకులాడ లేదు అని స్పష్టం చేశారు. తాను ఎప్పుడూ కూడా ఎవరికీ భయపడేది లేదన్నారు. తన ఆఖరి రక్తపు చుక్క వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం కొన సాగుతుందన్నారు. అనంతరం ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసే ప్రజలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ వి.ఉమామహేశ్వర రావు, డాక్టర్ పప్పూర్ నికుంజ్, ఫిలిం డైరెక్టర్ వి.వంశీ బాబు, వేగి రాధాకృష్ణ, దాడి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల ప్రయోజనార్థం ఎకరా స్థలం కేటాయించాలి : ముస్లింల ప్రయోజనార్థం ఎకరా స్థలం కేటాయించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కు తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ విజ్ఞప్తి చేశారు. బక్రీద్ సందర్భంగా నగరంలోని న్యూ కాలనీ ప్రాంతంలో ఉన్న హోటల్ సింకా గ్రాండ్ లో ముస్లింలను కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. ముస్లింల సౌకర్యార్థం ఒక ఎకరా భూమిని ప్రభుత్వం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ప్రస్తుతం కొనసాగుతున్న మహానాడులో తీర్మానం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను బి.వి.రామ్ కోరారు.

చీపురు పుల్ల ముట్టుకోకూడని చోట వెదురు వనం ఖాళీ: ప్రేక్షక పాత్రలో అధికారులు

ఉష శ్రీ ప్రతినిధి వెంకట్ 27-05-2025, దేవీపట్నం: ముంపు గ్రామాల్లో చీపురు పుల్ల సైతం ముట్టుకోకూడదన్న కఠిన నిబంధనలు అమల్లో ఉన్నా, అంగులూరు అటవీ బీట్‌లో మాత్రం యథేచ్ఛగా వెదురు కొల్లగొట్టుడు జరుగుతోంది. అటవీ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అసలు ఏం జరిగింది: అక్రమం: ఇందుకూరు రేంజ్ పరిధి అంగులూరు బీట్‌లో నిన్న ఒక్కరోజే 25 మంది కూలీలతో సుమారు 1000 వెదురు కర్రలను నరికేశారు. అధికారుల పాత్ర: ఈ అక్రమ తతంగం వెనుక సంబంధిత ఫారెస్ట్ బీట్ అధికారి హస్తం ఉందని, అటవీ శాఖ పై అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా రంపచోడవరం డీఎఫ్ఓ, ఎస్‌డీఎఫ్ఓ స్థాయి అధికారులు సంఘటనా స్థలానికి వెళ్లి పర్యవేక్షించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముంపు గ్రామాల ప్రజలు కనీసం వంట చెరుకు కోసం కొమ్మను కూడా ముట్టుకోలేని పరిస్థితి ఉంటే, అక్రమార్కులు మాత్రం అంగులూరు బీట్‌ను అడ్డాగా మార్చుకున్నారు. ఇదే బీట్‌పై గతంలోనూ పలు ఆరోపణలు వచ్చాయి. 'దొరికితే దొంగ' తీరు: అక్రమార్కుడు స్వయంగా "5000 సీఫీజ్ కట్టేసి సరుకు పట్టుకు వెళ్లిపో అన్నారు ఫారెస్ట్ అధికారులు" అని చెప్పడం కలకలం రేపుతోంది. అంటే దొరికితే దొంగ, దొరకకపోతే దొర అన్న చందాన అధికారుల తీరు ఉందని పర్యావరణ ప్రియులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ఈ అక్రమ కలప వ్యాపారస్తులపై, బాధ్యులైన సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

రెండవ రోజు ఉత్సాహంగా మహానాడు పసుపు పండుగ వేడుకలు నిర్వహించిన రజ్జబ్,బొబ్బూరి, బోయళ్ళ మన్నెపల్లి, బత్తుల

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ సిఎస్పురం మండలంలోని టిడిపి ప్రజా ప్రతినిధులు బొబ్బూరి రమేష్, బోయళ్ళ నారాయణరెడ్డి, మన్నేపల్లి శ్రీనివాసులు, బత్తుల వెంకటాద్రి, క్లస్టర్ ఇంచార్జ్ రజబ్ భాష ఆధ్వర్యంలో బుధవారం /గురువారం తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. తదుపరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి కార్యకర్తలు చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ స్థాపించినప్పటి నుండి పార్టీ గెలుపు కోసం కృషి చేసిన నాయకులకు ఘనంగా సన్మానించారు. తదుపరి క్లస్టర్ 3 పరిధిలో క్లస్టర్ ఇంచార్జ్ మండల నాయకులు ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనకబడిన పేదలకు, తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యుల ఖర్చుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి, మన్నెపల్లి శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, క్లస్టర్ ఇంచార్జ్ షేక్ రజబ్ భాష, షేక్ అబ్దుల్లా, పాములపాటి నరసయ్య, బత్తుల వెంకటాద్రి, మన్నెపల్లి మహేంద్ర, రేనాటి వెంకటేశ్వర్లు నాయుడు, తిరుపతయ్య, మల్లికార్జున, ఆర్ కె వలి, ఖాజా మస్తాన్, చంద్రశేఖర్, టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించిన రజియా సయ్యద్

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతిక.. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా స్థానిక శేషమహాల్ నందు బుధవారం/ గురువారం ఏర్పాటుచేసిన మహానాడు కార్యక్రమంలో నేడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ మండల మహిళా ప్రధాన కార్యదర్శి రజియా సయ్యద్. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ... వెండితెరపై పౌరాణిక, జానపద, సాంఘిక పాత్రలతో తెలుగువారి గుండెల్లో దేవుడిగా నిలిచారన్నారు శ్రీకృష్ణుడు, రాముడు, రావణుడు వంటి పాత్రలకు ఆయనే ప్రాణం పోశారు. రాజకీయ నాయకుడిగా" తెలుగువారి ఆత్మగౌరవం " నినాదంతో రాజకీయాల్లోకి వచ్చి, సామాన్య ప్రజల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టారు అన్నారు.

బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన

(ఉష శ్రీ-రావులపాలెం రిపోర్టర్ దుర్గాప్రసాద్) అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని ముస్లిం సోదర, సోదరీమణులందరికీ అమలాపురం తెలుగు యువత అధ్యక్షులు, మరియు రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిలువూరి సతీష్ రాజు గురువారం బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం,ప్రేమ, సోదరభావం,దానధర్మాలకు ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలన్నారు. అలాగే సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం, మానవతా విలువలు మరింత బలపడేలా ఈ పండుగ స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఐక్యతా భావంతో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అల్లాహ్ కృపతో నియోజకవర్గ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సుభిక్షం కలగాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు

మున్సిపల్ సేవల ప్రైవేటీకరణను ఉపసంహరించాలి : సీఐటీయూ

అమరావతి,(ఉషశ్రీ)మే 28: మున్సిపల్ పౌర సేవలు, నీటి సరఫరా, వీధిలైట్లు, పార్కుల నిర్వహణ తదితర 14 కీలక విభాగాలను పీపీపీ విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు కె. నాగభూషణ, ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం వల్ల వేలాది మంది మున్సిపల్ కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడటమే కాకుండా పట్టణ ప్రజలపై అదనపు పన్నుల భారం పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుల మేరకు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. పట్టణాభివృద్ధి శాఖలో ఉన్న లోటు బడ్జెట్‌ను పూడ్చుకునేందుకు ప్రైవేటీకరణకు బదులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు పెంచాలని, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై పన్నుల ద్వారా ఆదాయం సమీకరించాలని సూచించారు.

చంద్రగూడెంలో ఈ నెల 29న ప్రత్యేక గ్రీవెన్స్

ఎన్‌టీఆర్ జిల్లా, (ఉషశ్రీ)మే 28: ప్రజలకు మరింత చేరువగా పారదర్శక పరిపాలన అందించాలనే లక్ష్యంతో నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. మైలవరం నియోజకవర్గ స్థాయి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఈ నెల 29వ తేదీ శుక్రవారం చంద్రగూడెంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఉదయం 10 గంటల నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని చెప్పారు. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. ప్రతి వినతిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పేర్కొన్నారు.

ఆకివీడులో గాలివాన బీభత్సం

ఆకివీడు: (ఉషశ్రీ) మే 28 పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో గురువారం రాత్రి ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి తీవ్ర ఉష్ణోగ్రతతో అల్లాడిన ప్రజలు ఈ అకాల వర్షంతో కాస్త చల్లబడి ఉపశమనం కలిగింది. బలమైన గాలులు కారణంగా పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆకివీడు లో అంధకారం అయ్యింది. ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడితే వెంటనే తమకు సమాచారం అందించాలని విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు సూచించారు. ఆకివీడు కైకలూరు మధ్య రైల్వే విద్యుత్ అంతరాయం కారణంగా ఆకివీడు రైల్వే స్టేషన్లో గంటకు పైగా నిలిచిపోయిన శేషాద్రి ఎక్స్ప్రెస్.(బెంగళూరు ఎక్స్ప్రెస్ ట్రైన్ నెంబర్ 17210) ఆలపాడు వద్ద రైల్వే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఫెయిల్ అయినట్లుగా రైల్వే అధికారులు గుర్తించారు. గంటకు పైన ట్రైన్ నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవు తున్నారు. తిరుపతి పూరి ఎక్స్ప్రెస్ కూడా ఆకివీడు ఉండి మార్గంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆకివీడు రైల్వేస్టేషన్లో నిలిచిపోయింది.

తెలుగు జాతి గర్వకారణం ఎన్‌టీఆర్

పార్వతీపురం ఉష శ్రీ జి.ఎస్ ఆర్ సిహెచ్ మూర్తి, మే 28: తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను పార్వతీపురంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించి కోట్లాది ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత ఎన్‌టీఆర్‌కు జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి, డిఆర్ఓ కె హేమలత అధికారులు ఘన నివాళులు అర్పించారు. ఎన్‌టీఆర్ జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా ఎన్‌టీఆర్ పేదల సంక్షేమానికి అనేక విప్లవాత్మక పథకాలను ప్రవేశపెట్టి సామాన్య ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని పేర్కొన్నారు. తెలుగు జాతి గౌరవాన్ని జాతీయ స్థాయిలో చాటిచెప్పిన మహానేతగా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ప్రజా సేవ, నిబద్ధత, సంక్షేమ పాలనలో ఎన్‌టీఆర్ చూపిన మార్గం నేటి తరాలకు ఆదర్శమని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని ఎన్‌టీఆర్ సేవలను స్మరించుకున్నారు.

మహానాడు ప్రాంగణంలో జై తెలుగుదేశం, జై చంద్రబాబు నినాదంతో జేజేలు పలికిన కార్యకర్తలు

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ పామూరు పట్టణం లోని శేష మహాల్ నందు బుధవారం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన మహానాడు కార్యక్రమానికి స్థానిక కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పండగ వాతావరణం లో జరుపుకున్నారు. మహానాడు కార్యక్రమంలో భాగంగా తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా విగ్రహానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుధా కేక్ కట్ చేసివిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లస్టర్ ఇంచార్జ్ గుంటుపల్లి శ్రీనివాసులుమాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోని పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుధా మాట్లాడుతూ,పార్టీ బలోపేతానికి క్లస్టర్ వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతుందని, స్థానిక సమస్యల పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువత, క్లస్టర్ పరిధిలోని గ్రామ కమిటీ సభ్యులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించిన మన్నం... చుంచు

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ పామూరు మండలం కంబాలదిన్నె గ్రామపంచాయతీలోని ఎన్టీఆర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం జెండా ఆవిష్కరించిన కంబాలదిన్నె గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... తెలుగువారి ఆత్మగౌరవని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడు ఎన్టీఆర్ " అని కొనియాడారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చారిత్రక నిర్ణయాలు నేటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కంబాల దీన్నే గ్రామ పార్టీ అధ్యక్షులు మన్నం రమణయ్య, మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య, పోక వెంకటరత్నం, గొళ్ళ మాల్యాద్రి, గురు స్వామి, ఓరుగంటి సుబ్బమ్మ, నల్ల బో తులజయమ్మ, ఏలూరి నరసింహారావు, మల్లెల శ్రీనివాసులు, ఓరుగంటి చిన్న పుల్లయ్య, రాయి వెంకటస్వామి, పోక శ్రీనివాసులు, పాల్గొన్నారు.

పిచ్చాల వెంకటమ్మ దశదిన కర్మ కార్యక్రములో పాల్గొన్న - గంగసాని

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ పామూ పామూరు మండలం కంబాలదిన్నె గ్రామం పిచ్చాల వెంకటమ్మ దశదిన కర్మ కార్యక్రములో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన పామూరు మండలం వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి ,అంబటి కొండారెడ్డి,పిచ్చాల రామచంద్రారెడ్డి ,హజరత్ రెడ్డి, రమణారెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకటేష్ రెడ్డి ,మధు ,వేణు,ఇరగల మస్తాన్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి ,మాలకొండారెడ్డి,మూల రమణారెడ్డి,ఆదూరి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మై టిడిపి' యాప్ వినియోగం, హాజరు నమోదు అత్యంత కీలకం

భీమునిపట్నం/ఆనందపురం, ఉష శ్రీ: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమంలో 'మై టిడిపి' యాప్ వినియోగం మరియు డిజిటల్ హాజరు నమోదు అత్యంత ప్రాముఖ్యమైనవని, దీనిపై పార్టీ శ్రేణులందరూ పూర్తి అవగాహన పెంచుకోవాలని భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు గంటా శ్రీనివాస రావు పిలుపునిచ్చారు. ఈ విషయమై భీమిలి నియోజకవర్గం నుండి మహానాడుకు తరలివచ్చే నాయకులు, కార్యకర్తలు మరియు ఐటీడీపీ విభాగం ఈ సాంకేతికత వినియోగంలో ముందుండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఐటీడీపీ విభాగం క్షేత్రస్థాయిలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, డిజిటల్ ప్రక్రియను విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు కాకర సురేష్ కుమార్ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ సాంకేతికతను ముందుండి నడిపిస్తుందని, మహానాడు వంటి చారిత్రాత్మక వేదికపై 'మై టిడిపి' యాప్ ద్వారా హాజరు నమోదు చేయడం మరియు పార్టీ కార్యక్రమాలను డిజిటల్‌గా అనుసంధానించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. భీమిలీ నియోజకవర్గంలోని ఐటీడీపీ ప్రతినిధులుగా మేమంతా ఇక్కడే అందుబాటులో ఉన్నామని, ప్రతి కార్యకర్తకు, నాయకునికి ఈ యాప్ వినియోగంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం నాయకులు చిక్కాల విజయ బాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తట్రాజు అప్పారావు, క్లస్టర్ ఇంచార్జ్ మీసాల సత్యనారాయణ, బి ఆర్ బి నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు కోరాడ వైకుంఠం, పెద్దిపాలెం గ్రామ అధ్యక్షుడు మరుపిళ్ల సాయి జనేశ్వర్, కోరాడ నవీన్, మారుపిల్ల బాంధవ్, స్థానిక ఐటీడీపీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జమ్మి చెరువు పార్క్ లో 'మహా నిర్లక్ష్యం'

భీమునిపట్నం, ఉష శ్రీ: స్థానిక జమ్మి చెరువు పార్క్ మహా నిర్లక్షయానికి గురవుతుంది. లక్షలాది రూపాయలతో అభివృద్ధి చేసిన పార్క్ లో కాపలాదారుడు లేక పశువులు స్వేచ్ఛగా సంచరిస్తూ పార్క్ బ్యూటిఫికేషన్ ను నాశనం చేస్తున్నాయి. పశువులు స్వేచ్ఛగా పార్క్ లో సంచరించడం తో వ్యాయామం కోసం వచ్చే పురుషులు, మహిళలు, పిల్లలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. జీవిఎంసీ అధికారులు వెంటనే స్పందించి పశువుల ప్రవేశానికి అడ్డుకట్ట వేసి పార్క్ నిర్వహణ పై దృష్టి సారించి పార్క్ భ్రద్రతను కాపాడాలని వాకర్స్ కోరుతున్నారు.

క్లస్టర్ ఇంచార్జ్ అడుసుమల్లి ఆధ్వర్యంలో పసుపు పండగ మహానాడు

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ పామూరు మండలంలోని బొట్లగూడూరు గ్రామంలో 11వ క్లస్టర్ ఇంచార్జ్ అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం/ గురువారం తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి కార్యకర్తలు చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, గృహసారథులు కే ఎస్ ఎస్ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళ విభాగ సభ్యులు, కార్యకర్తలు, మరియు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతి కీర్తిని వ్యాపింపజేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్: ఎమ్మెల్యే కాకర్ల సురేష్

ఉష శ్రీ ప్రతినిధి సీతారామపురం మండలం (మే 28) తెలుగు జాతి కీర్తిని దేశం నలుమూలలా వ్యాపింపజేసిన మహోన్నత వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ తెలిపారు. ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా సీతారామపురం మండల కేంద్రంలోని ఎండిఓ ఆఫీస్ ఎదురుగా రెండు రోజులు పాటు నిర్వహిస్తున్న మినీ మహానాడులో చివరి రోజు గురువారం మాజీ శాసనసభ్యుడు కంభం విజయరామిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకుడు ఓబుల్ రెడ్డి లతో కలిసి ఆయన పాల్గొన్నారు. నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి ఎన్టీఆర్ జన్మదిన కేక్ ను కట్ చేసి పంచిపెట్టారు. మహానాడు బుక్ లెట్ ను ఆవిష్కరించారు. ఇటీవల మరణించిన టిడిపి సీనియర్ నాయకులను స్మరించుకుంటూ మౌనం పాటించారు. అనంతరం సీతారామపురం మండలంలోని 14 పంచాయతీల పరిధిలో టిడిపి కి చెందిన సీనియర్ నాయకులను శాలువాలతో సన్మానించారు. అనంతరం కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన భోజన వసతి లో పాల్గొని కార్యకర్తలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ చింతల శ్రీనివాసులు, మాజీ కన్వీనర్లు కప్ప ప్రభాకర్ రాజు, వెంగల శెట్టి వెంకటేశ్వర్లు,ముత్తం శెట్టి చెన్నకేశవులు, మాజీ జెడ్పిటిసి కలివెల జ్యోతి, సొసైటీ అధ్యక్షుడు సోమనబోయిన రాజశేఖర్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ముత్తూరు సుమన్ బాబు ,క్లస్టర్ ఇంచార్జ్ తోకల రామచంద్ర, మండల టిడిపి యూత్ అధ్యక్షుడు పసుపులేటి వికాస్ బాబు (విక్కీ), ఎంపీటీసీ తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, టీడీపీ నాయకులు ఎడమ తిరుపతయ్య, నేలటూరి జాషువా,తురకా వెంకటేశ్వర్లు, ఎడమ ప్రవీణ్, భాగ్యమ్మ, ముత్తూరు సుబ్బయ్య, కుర్రా రత్తయ్య, సింగాల నాగేష్, , దేవర వెంకటేశ్వర్లు, పిడుగు రమేష్, పిన్ని బోయిన రమణయ్య, ఆలూరు వెంకటసుబ్బయ్య, మాలకొండయ్య, తోట మనోజ్, కాశిపోగు రాజేష్, ఇజ్రాయిల్, ఖాజా మొహిద్దిన్, విజయ్, ఏనుగుల సుబ్బరాయుడు, కరుణాకర్ రెడ్డి ,జయరాములు, షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెండవరోజు మహానాడు

ఉష శ్రీ వరికుంటపాడు ప్రతినిధి బాలు మండల కేంద్రమైన వరికుంటపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రాంగణంలో 2026 మహానాడు వేడుకలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనల మేరకు టీడీపీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్రావు ఆధ్వర్యంలో బుధవారం , గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. పసుపు జెండాలు, పార్టీ నినాదాలతో మండల కేంద్రం కళకళలాడింది. ఈ సందర్భంగా పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమాన్ని క్లస్టర్ల వారీగా ఏర్పాటు చేసిన ఎస్ఈడి స్క్రీన్ల ద్వారా కార్యకర్తలు వీక్షించారు.మహానాడు సందర్భంగా చంద్ర మధుసూదన్రావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి సమస్యలపై ప్రజలతో కలిసి పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రావెళ్ల నాగేంద్ర, వైస్ ఎంపీపీ టు దేవనబోయిన మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయిన శ్రీకాంత్ యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు ముజే లక్ష్మీనారాయణ, యూనిట్ ఇంచార్జ్ నాదెండ్ల రాజా, క్లస్టర్ ఇంచార్జ్ పోక మహేష్, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, డైరెక్టర్ కొండలరావు, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య మరియు నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రెండో రోజు మహానాడు

భీమునిపట్నం, ఉష శ్రీ: మహానాడు రెండవ రోజైన గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నియోజకవర్గంలోని వివిధ వేదికలను సందర్శించారు. పద్మనాభం, గెద్దపేట, భీమిలి, ఆనందపురం, జీవీఎంసీ 4 వ వార్డులో వర్చువల్ మహానాడు జరుగుతున్న తీరును సమీక్షించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న వారి కోసం ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య రూపకాలను తిలకించారు. గెద్దపేట, ఆనందపురం వేదికల వద్ద కార్యకర్తలు, నాయకులకు వడ్డించడానికి సిద్ధం చేస్తున్న వంటకాలను పరిశీలించారు. ఎంతమంది హాజరవుతున్నారు, ఎందరికి భోజన సదుపాయం సిద్ధం చేస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. ఆనందపురం మండలంలో స్వయంగా భోజనం వడ్డించారు. మహానాడు ప్రధాన వేదికపై ప్రసంగాలను కార్యకర్తలతో కలిసి వీక్షించారు. సీనియర్ టీడీపీ నాయకులకు శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. పద్మనాభం వేదిక వద్ద మాజీ మంత్రి స్వర్గీయ ఆర్.ఎస్.డి.పి. అప్పల నరసింహరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను పార్టీ వర్కింగ్ అధ్యక్షుడి హోదాలో నారా లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో హర్షం ప్రకటిస్తూ మహిళ నాయకురాళ్లతో గంటా కేక్ కట్ చేయించి తినిపించారు. పద్మనాభం మండలంలో కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, రామరాజు, మొకర అప్పలనాయుడు, , కాళ్ల సత్యనారాయణ, గోపీ రాజు, మజ్జి నందీష్, కురుమిన లీలావతి, గెద్ద ప్రసాద్, భీమిలిలో చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, కనకల అప్పలనాయుడు, ఆనందపురంలో తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, లొడగల వెంకట్రావు, శ్రీకాంత్ రాజు, మీసాల సత్యనారాయణ, బలిరెడ్డి మల్లికార్జునరావు, కోరాడ వైకుంఠం, మహంతి శివాజీ, 4 వ వార్డులో పాసి నరసింగరావు, గరికిన ఎల్లాజీ (కింగ్), పాసి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సామాజిక సేవకులు లీలా ప్రసాద్ జన్మదినోత్సవ వేడుకలు ..

మియాపూర్ ఉష శ్రీ ప్రతినిధి.. బుధవారం ప్రసాద్ స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ జన్మ దినోత్సవ వేడుకలు మియాపూర్ తరంగా బ్యాంక్ఎస్టా హాల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు వారి శ్రీమతి తులసి, వారి కుమార్తె కార్తీక , తల్లి ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మొవ్వ సత్యనారాయణ, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి రమాదేవి, మణికొండ కమ్మ సంఘం అధ్యక్షులు బ్రహ్మాజీ. పటాన్చెరువు, లింగంపల్లి కమ్మ సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లి వెంకటేశ్వరరావు, బీరంగూడ కమ్మ సంఘం అధ్యక్షులు రమేష్, నిజాంపేట కమ్మ సంఘం అధ్యక్షులు రాము. నిజాంపేట్ కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ రవి కిరణ్, వశిష్ట కాలేజీ చైర్మన్ లింగమనేని ప్రమీల, హోలిస్టిక్ హాస్పిటల్ చైర్మన్ రామచంద్ర , వివిధ కాలనీల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా బి ఆర్ ఎస్ నేత మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు..

శేరిలింగంపల్లి ఉష శ్రీ ప్రతినిధి.. శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ మారబోయిన రవి యాదవ్ జన్మదిన వేడుకలు పాపి రెడ్డి కాలని లో గల మల్టీ పర్పస్ పంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి యాదవ్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారబోయిన రవి యాదవ్ మునుముందు ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా భగవంతుని వేడుకొంటూ రవి యాదవ్ యువతరం రాజకీయంలోకి రావాలి మంచి పరిపాలన అందించాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ బహుజనులకు రాజ్యాధికార ఫలాలు అందాలని అన్నారు భేరి రామచంద్ర యాదవ్. యువతకు రాజకీయలో ముందుకు రాణించాలని నేటి సమాజంలో యువత మంచి ఆలోచన తోటి మంచి రాజకీయంతో పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, గోపి నగర్ బిసి నాయకులు నరసింహ గౌడ్ వెంకటేష్ మేస్త్రి, సందీప్ యాదవ్, రాజు గౌడ్, మేదరి మహేంద్ర సంఘం వెంకట్, గోపాల్ యాదవ్, రాజు యాదవ్, కిరణ్ ముదిరాజ్, శేరిలింగంపల్లి డివిజన్ లో ప్రజా ప్రతినిధులు యువజన నాయకులు మహిళా సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని మార బోయిన రవికుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

గన్నవరం నియోజకవర్గంలో వైభవంగా డిజిటల్ మహానాడు – 2026 కార్యక్రమాలు

● ప్రసాదంపాడు, అంబాపురం క్లస్టర్ల పరిధిలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పరిశీలకులు మన్నవ మోహన కృష్ణ ● ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నేతలు ● మహిళా రిజర్వేషన్ బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరుపై ఎమ్మెల్యే యార్లగడ్డ ధ్వజం ● బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ ● చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా లేకుండా చేయాలని కుట్ర పన్నిన జగన్ మోహన్ రెడ్డి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఆ హోదా అడుగుతున్నారని ప్రశ్న ● జగన్ తన పాదయాత్రను అమరావతి నుంచే ప్రారంభిస్తే అక్కడ జరిగిన అభివృద్ధిని కళ్లతో చూడవచ్చు : యార్లగడ్డ

ఉష శ్రీ గన్నవరం ప్రతినిధి ఏ మునీశ్వరరావు గన్నవరం నియోజకవర్గం ప్రసాదంపాడు క్లస్టర్–2, అంబాపురం క్లస్టర్–1 పరిధిలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటల్ మహానాడు – 2026 కార్యక్రమాల్లో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మహానాడు గన్నవరం నియోజకవర్గ పరిశీలకులు మన్నవ మోహన కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం తెచ్చి, ఇందిరా గాంధీ వంటి ప్రధానులను, ప్రతిభా పాటిల్ వంటి రాష్ట్రపతిని అందించిన కాంగ్రెస్ పార్టీ నేడు మహిళా రిజర్వేషన్ బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించడం బాధాకరమన్నారు. గతంలో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు డీలిమిటేషన్ రొటేషన్ ప్రతిపాదించగా, నంది ఎల్లయ్య వంటి ఏపీ ఎంపీల విన్నపం మేరకు మార్పులు చేశారని గుర్తు చేశారు. నేడు కాంగ్రెస్ తన పూర్వ నాయకుల ఆశయాలకు తిలోదకాలు ఇచ్చిందని విమర్శించారు. టీఎంసీ, డీఎంకే వంటి పార్టీలు కూడా గత ప్రభుత్వాల పథకాలను అడ్డుకోకపోయినా, మహిళా బిల్లును అడ్డుకోవడంతో ప్రజలు వారిని తిరస్కరించారని పేర్కొన్నారు. 1984లో ఇందిరా గాంధీ మరణం తర్వాత దేశవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచినా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 42 స్థానాలకు గాను 36 ఎంపీ స్థానాలు గెలుచుకుని తెలుగుదేశం పార్టీ దేశంలోనే ప్రధాన ప్రతిపక్షంగా అవతరించి చరిత్ర సృష్టించిందని గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడని కొనియాడారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించడం వల్లే బడుగులకు రాజ్యాధికారం దక్కిందని అన్నారు. 2019లో తాను కేవలం 270 అతి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయానని మళ్లీ తనను ఆదరించి రామవరప్పాడులో 6000 పైగా, ప్రసాదంపాడులో 5500 పైగా భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రాంత మహిళలు సభ్యత్వ నమోదులో ముందుండి పార్టీని నడిపించారని అభినందించారు. గత ఎమ్మెల్యే పదేళ్లు అధికారంలో ఉన్నా, తన ఆఫీస్ ఎదురుగా ఉన్న సీహెచ్‌సీ సెంటర్‌ను కూడా పట్టించుకోకుండా గాలికి వదిలేశారని విమర్శించారు. తాను నాలుగు కోట్ల సీఎస్ఆర్ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నానని చెప్పారు. హాస్పిటల్స్, గుడులు, బడులు పట్టించుకోకుండా, దావోజిగూడెం రోడ్డు, గన్నవరం సెంటర్ రోడ్లను కూడా నిర్మించకుండా కేవలం అరాచకాలతో నియోజకవర్గాన్ని భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడుకు ప్రతిపక్ష హోదా లేకుండా చేయాలని కుట్ర పన్నిన జగన్ మోహన్ రెడ్డి, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ప్రతిపక్ష హోదా అడుగుతున్నారని ప్రశ్నించారు. జగన్ తన పాదయాత్రను అమరావతి నుంచే ప్రారంభించాలని, అప్పుడే అక్కడ జరిగిన అభివృద్ధిని ఆయన కళ్లతో స్వయంగా చూడొచ్చని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను కొనసాగించాలంటూ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు వినతి.

ఉష శ్రీ ప్రతినిధి సీతారామపురం మండలం (మే 28) సీతారామపురం మండలంలోని మారం రెడ్డి పల్లి అరుంధతి వాడ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2026– 27 సంవత్సరానికి గాను ఒకటవ తరగతి నుండి 5వ తరగతులను ప్రాథమిక పాఠశాలలోనే కొనసాగించాలని కోరుతూ గురువారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు సీతారామపురం మాజీ జడ్పిటిసి కలివెల జ్యోతి ఆధ్వర్యంలో మారం రెడ్డి పల్లి గ్రామస్తులు వినతి పత్రాన్ని అందజేశారు. మారం రెడ్డి పల్లి అరుంధతి వాడలో ఉన్న ఆర్సీఎం ప్రాథమిక పాఠశాలను 2022వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం తీసివేసిందని అప్పటినుండి తాత్కాలికంగా తరగతులను కోనసాగిస్తున్నారన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా పాఠశాల తరగతులను కొనసాగించడం కష్టమని అధికారులు తెలుపుతున్నందువలన ఆర్ సి ఎం పాఠశాలలో సుమారు 25 మంది పిల్లలు ఉన్నారని వారికి దగ్గరలో ఎటువైపు చూసిన సుమారు రెండున్నర కిలోమీటర్ల దూరంలో పాఠశాలలు లేకపోవడం అంతేకాకుండా సాంఘిక పరమైన ఇబ్బందులు తలెత్తడంతో విద్యార్థుల భవిష్యత్తుకు ఆటంకం కలిగే అవకాశం ఉన్నందున మారం రెడ్డి పల్లి లోని అరుంధతి వాడలో తాల్కాలికంగా తరగతులు నిర్వహిస్తున్న ఆర్సీఎం ప్రాథమిక పాఠశాలలోనే 2026– 27 విద్యా సంవత్సరంలో కూడా తరగతులను నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

ఉష శ్రీ ప్రతినిధి సీతారామపురం మండలం (మే 28) త్యాగానికి సంబంధించి అల్లాహ్ ఆదేశాల మేరకు ప్రవక్త ఇబ్రహీం తన కుమారుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధపడిన మహోన్నత త్యాగానికి గుర్తుగా ముస్లిం సోదరులంతా జరుపుకునే ప్రకృతి వేడుకలు గురువారం సీతారామపురం లో ఘనంగా జరిగాయి. అల్లాహ్ పై నమ్మకం ఉన్న ఏ వ్యక్తికి కూడా ఎన్నడూ అన్యాయం జరగదని,అల్లాహ్ ను నమ్ముకున్న ప్రతి ఒక్కరూ ఆనందంతో పాటు పరమశాంతిని కూడా పొందుతారనే నిజానికి ఈ పండుగే ఒక నిదర్శనని తెలుపుతూ మత పెద్దలు ఖురాన్ సందేశాన్ని బోధించారు.

ఘనంగా ఎన్టీఆర్ 103 వ జయంతి వేడుకలు..

శేరిలింగంపల్లి ఉష శ్రీ ప్రతినిధి.. ఎన్టీఆర్ 103 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ,మియాపూర్ యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్.తెలుగు జాతి గర్వకారణం, పద్మశ్రీ పురస్కార గ్రహీత, మహానటుడు, దూరదృష్టి కలిగిన మహానేత డాక్టర్ నందమూరి తారక రామారావు (ఎన్‌టీఆర్) 103వ జయంతి వేడుకలు మియాపూర్ పరిధిలోని జేపీ నగర్ , దీప్తి శ్రీనగర్ డివిజన్‌లలో ఘనంగానిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ , మియాపూర్ యువ నాయకులు యలమంచి ఉదయ్ కిరణ్ , నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు తెలుగు ప్రజలకు ఆత్మగౌరవాన్ని తీసుకువచ్చిన మహానేతను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాకుండా ఓ మహా విప్లవం, తరతరాలకు స్ఫూర్తిగా నిలిచే మహనీయుడని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తి హక్కులు, వికేంద్రీకృత పాలన, పేదలకు గృహాల కల్పన, రూ.2 కిలో బియ్యం పథకం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ సిద్ధాంతం నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సాంబశివరావు, కావూరి ప్రసాద్,కట్ల శేఖర్ రెడ్డి,సునీల్ ,గిరి,అశోక్,బాలకృష్ణ,కృష్ణ గౌడ్,శ్రీనివాస్, నాని, గురువులు, రాధాకృష్ణ, చారి, రామ్, వెంకటేష్, ప్రవీణ్, సాయి తదితరులు పాల్గొని ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించారు.

మహానాడు" విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్

ఉష శ్రీ పామూరు ప్రతినిధి రజియా సయ్యద్ టిడిపి పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రెండు రోజుల వార్షికోత్సవ మహానాడు అపూర్వ విజయాన్నిసాధించింది ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడానికి అహర్నిశలు కృషిచేసిన పార్టీ నాయకులకు, క్లస్టర్ మరియు యూనిట్ స్థాయి కార్యకర్తలకు, మహిళ విభాగాలకు, మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, కార్యకర్తల భాగస్వామ్యంతో మహానాడు ఒక పండగ వాతావరణంలో జరుపుకున్నామని అన్నారు. పార్టీ పిలుపు మేరకు ప్రతి క్లస్టర్ లోను నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేశారని, ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లోనూ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహానాడు ను దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన తెలుగుదేశం పార్టీ పామూరు మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్

ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా మెగా బ్లడ్ క్యాంపు, మెగా హెల్త్ క్యాంపు..

శేరిలింగంపల్లి ఉష శ్రీ ప్రతినిధి.. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 103 వ పుట్టినరోజు సందర్భంగా గోకుల్ ప్లాట్స్ మధుర బాంకెట్ హాల్లో ఏర్పాటుచేసిన మెగా బ్లడ్ క్యాంప్ , హెల్త్ క్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ మెగా క్యాంపు కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఏమ్ ఎల్ ఏ అరెకపూడి గాంధి , మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహనరావు , బండి రమేష్ , రాష్ట్ర నాయకులు మొవ్వ సత్యనారాయణ, మహా న్యూస్ సి.ఎం.డి మరెళ్ళ వంశి కృష్ణ , శేర్లింగంపల్లి జోన్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ , మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మాదాపూర్ ట్రాఫిక్ ఏ సి పి చంద్ర శేఖర్ రెడ్డి శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ , హైదర్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు , ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్, గురుమూర్తి , గోనుగుంట్ల వెంకట్రావు , బండారు బాబు, కిలారు కోటి రాఘవులు, ఏం నాగార్జున , జి.అభినాష్, జి. స్వాములు, కె. వెంకటేష్, మన్నె రాధాకృష్ణ, కె.రాంబాబు, ఏం జనార్దన్, జే. శ్రీకాంత్, కె. రత్నం, కె. హరికృష్ణ, జి. అశోక్, కె హనుమంతరావు, పాల్గొన్నారు. యెన్ టి ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, శ్రీ లీలా ప్రసాద్ గారి ఆధ్వర్యంలో 17 వ బ్లడ్ డొనేషన్, ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఆర్ ట్రస్ట్, మెడికవర్ హాస్పిటల్స్, హోలిస్టిక్ హాస్పిటల్స్, పాల్గొన్నాయి. సుమారు బ్లడ్ 411 యూనిట్స్ కలెక్ట్ చేయడం జరిగింది, దాదాపు 800 మంది వైద్య పరీక్షలు చేయించు కోవడం జరిగింది. అందరికి ఎన్ టి ఆర్ ట్రస్ట్ తరుపున సర్టిఫికెట్స్, ఎన్ టి ఆర్ 2026 క్యాలెండర్ మరియు కిట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి టిఫిన్స్, బోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, సహకరించిన ప్రతి ఒక్కరికి, ఎన్ టి ఆర్ ట్రస్ట్ కి వారి సిబ్బంది కి,బాంక్వెట్ హాల్ అధిపతి గోనుగుంట్ల వెంకట్రావు కి వారి సిబ్బంది కి, మెడికవర్ హాస్పిటల్ సిబ్బంది కి, యాజమాన్యానికి, హోలిస్టిక్ హాస్పిటల్ సిబ్బంది కి, యాజమాన్యానికి, వైద్యులకు, ముఖ్యంగా ఆర్గనైజర్స్ అందరి, బ్లడ్ డోనర్స్ కి పేరు పేరున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియ చేసిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్.

మర్రిపాడు ఎస్ఐ బలరాం రెడ్డిను సన్మానించిన అక్షయ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పవన్ కుమార్ రెడ్డి

ఉష శ్రీమర్రిపాడు ప్రతినిధి బాలు ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బలరాంరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అక్షయ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పవన్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బోడే వెంకటేశ్వర్లు రెడ్డి మారం రెడ్డి శివారెడ్డి పాల్గొన్నారు

PRINTED, PUBLISHED, OWNED BY ILIPILLA MOHAN, D.NO: 6-11-2, KILARI APPALASWAMI STREET, NAGA LAKSHMI NILYAM, ANJANEYAVAGUSENTAR, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH- 520001, PRINTED AT GANTYADA APPA RAO D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH-523001 P.H: 92950 03377,EMAIL: ushasri2025@gmail.com,RNI NO: APTEL/25/A4894,EDITOR: ILLIPILLA MOHAN